Regd N. H 45 Estd 1925.
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 201
6 పేజీలు : వెల 0-1-6
హైదరాబాద్: ఆదివారం
28-8-1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ;

కవిరాజ్ యస్. యన్. సెన్ వారి.
సిద్ధమకరధ్వజ
గరము బలహీన, మెదడు, నెర్వు యొక్క బలహీనత మరియు అనారోగ్యములకు అమోఘముగ పనిచేయును.
కవిరాజ్ యస్. యన్. సెన్ మరియు కంపెని లిమిటెడ్
18/1, అండ్ 19, లోవర్ చిత్పూర్ రోడ్ కలకత్తా 1

కుల, మురాతత్వాలను విడనాడి దేశనిర్మాణానికృషి చేయండి

మురికి పేటలను నిర్మూలించి చక్కని చిన్నయిండ్లను నిర్మించాలి

సనత్‌నగర్ కార్మిక కాలనీకి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీపంత్ వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 27

కేంద్ర హోంమంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ నేడు నగరంలో తీరికలేని కార్యక్రమంలో నిగమగ్నుడైనాడు. రాజప్రముఖ్ నిజాంను, అతనిపెద్ద కుమారుడు బీరారు యువరాజును యితర నాయకుల్ని కలుసుకొని చర్చలు జరపడంగాక 1200 మంది కార్మికులకు ఉద్దేశించబడిన పారిశ్రామిక కార్మిక కాలనీకి, 502 మంది స్త్రీలకు పనికల్పించే అగ్గిపెట్టెల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవంచేసి హిమాయత్‌సాగర్‌వద్ద గ్రామీణ కాలనీకి రాష్ట్రపతి పేర "రాజేంద్రనగర్" అని నామకరణం చేశారు.

దేశంమండి నిరుద్యోగాన్ని నిర్మూలించి, వసతిలేనివారికి నిలవనీడచూపి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించినప్పుడే స్వాతంత్ర్య ప్రయోజనాన్ని సామాన్య మానవుడు పొందగలడని శ్రీ పంత్ ఈ సందర్భాలలో మాట్లాడుతూ అన్నారు.

కేంద్ర ప్రభుత్వ హోంమంత్రి పండిట్ గోవింద్ వల్లభ్‌పంత్ నేటి ఉదయం సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలోని కార్మిక కాలనీకిపారంభోత్సవంచేస్తూ పట్టణ ప్రాంతాలలో మురికి కొంపలను తొలగించడం అత్యవసరమన్నారు. మురికి కొంపల నిర్మూలన, నివాస గృహాల నిర్మాణం అనేవి రెండూ ఒకేసారి పరిష్కరించబడిన సమస్యలని ఆయనన్నారు.

గృహవసతి సమస్య చాల ముఖ్యమైనదనిఆయనన్నారు. పట్టణప్రాంతాలలో ఒక కోటి యిండ్లు, గ్రామాలలో అంతకంటే ఎక్కువ యిండ్లు నిర్మించబడాలని ఆయనన్నారు. ఈ విషయమై ప్రభుత్వం శక్తికొలదీ ప్రయత్నిస్తున్నది. పారిశ్రామిక క్షేత్రాలు, పెద్ద సంస్థల యజమానులుకూడ దీనికి పూనుకోవాలి. యజమానులు తమ పనివారలకు ఆరోగ్యకరమైన నివాస గృహాల్ని ఏర్పాటుచేస్తే పని సమర్థత ఉత్పత్తి పెంపొందుతాయి.

శీఘ్ర కాలంలో అధునాతన సౌకర్యాలన్నిగల చిన్న యిండ్లకు అధిక ప్రాధాన్యం వుంటుందని ఆయనన్నారు. పెద్ద యిండ్లు కొలాసుగుంటాయి. నగరంలో పెద్ద భవనాలను పడగొట్టి క్రొత్తవాటిని నిర్మించడంగాక క్రొత్త యిండ్లను నగరానికి సమీపంలో నిర్మించాలని ఆయనన్నారు. విస్తరణ విషయంలో ప్లాన్ అవసరం. సాధ్యమైనంతవరకు స్థానికవస్తు సామగ్రితో ఈ యిండ్ల నిర్మాణానికి ఉపయోగించాలి. సిమెంటు, ఇనుము ఇంకా కొరతగా నున్నందున ప్రత్యామ్నాయ పద్ధతుల్ని ఉపయోగించబడాలి.

కూలీలు, యితర సమస్యజీతాలు వారికి గృహాలను నిర్మించాలని ఆయన స్థానిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు. చాలమలినమైనవనిచేసే పాకీవారికి శుభ్రమైన యిండ్లు, సౌకర్యాలు కల్గిచడంటే అంటురోగాల వ్యాప్తికి కారణమగును.

హైద్రాబాద్ కార్మికుల్ని శ్రీ పంత్ అభినందించారు. రు. 35 లక్షల ఖర్చుతో వారు 40 రెండు అంతస్తుల యిండ్లు 1200 ఒకగది యిండ్లుకార్మిక సహకార సంస్థద్వారా నిర్మించుకొని యితరులకుమారదర్శకులైనారు. రాష్ట్ర ప్రభుత్వాన్నికూడ వారి గృహవసతి ప్రణాళికలకుగాను పండిట్ పంత్ అభినందించారు.

హైద్రాబాద్‌లో ఉర్దూ

హయిద్రాబాద్‌లో ముందు తరతరాలు హిందూస్తానీ లేక ఉర్దూ ప్రాబల్యంలో ఉండుండెదని తాను భావించానని కాని యిప్పుడు మార్చవచ్చి ఇంగ్లీషుకు ఎక్కువ ప్రాముఖ్యం ఉండటం గమనించానని అన్నారు. ఇంగ్లీషుకు తాను వ్యతిరేకినికానని అయితే సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్లు వ్యవహారాలను నడపడానికి అయా భాషలలో పని నిర్వహించాలన్నారు

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు వందన సమర్పణం చేస్తూ ఉభయనగరాలు రాష్ట్రంలోని మునిసిపల్ పట్టణాల మస్టర్ ప్రణాళికను ప్రస్తావించారు.

గృహవసతి శాఖామంత్రి శ్రీ గోపాలరావు ఎళ్ళోటే కేంద్రహోంమంత్రిని ఆహ్వానిస్తూ పారిశ్రామిక కార్మికులకు హయిద్రాబాద్ రాష్ట్రంలో 75,000 యిండ్లు అవసరమున్నారు. తొలి పంచవర్ష ప్రణాళికలో 6,000 యిండ్లనిర్మాణం ప్రారంభించబడింది. ఈ యిండ్ల నిర్మాణంలో కార్మికుల ఆర్థిక ప్రయోజనాల సంరక్షణకు ఏర్పాటుచేయబడిన కార్మిక సహకార సంస్థల ఫెడరేషన్‌కు ఈ పని అప్పగించి రాష్ట్ర ప్రభుత్వం నూతన దృక్పథాన్ని అనుసరించినదని మంత్రి అన్నారు.

తక్కువ ఆదాయం వచ్చేవారికి గృహవసతికి ప్రణాళిక క్రింద కేంద్ర ప్రభుత్వం హయిద్రాబాద్ కు రు. 1 కోటి కేటాయించినది. దీని 1956 మార్చిమాసాంతంలోగాఖర్చుచేయాలి. రాష్ట్ర ప్రభుత్వం హయిద్రాబాద్ నగరంలో రు 33 99 లక్షలతో 225 ఇండ్లు నికింద్రాబాద్‌లో 225 యిండ్లు జిల్లాలలో 6 0 యిండ్లు నిర్మించ సంకల్పించినది. ఇవిగాక స్థానిక సంస్థలు తమ పనివారలకు 600 యిండ్లు నిర్మించుకొంటాయి. హయిద్రాబాద్,నికింద్రాబాద్ జరియా జిల్లాలలోని పట్టణాల సహకార గృహవసతి సంఘాలు 25కు రు. 15 60 లక్షలు ఖర్చుచేయబడింది.

అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ

శ్రీ పంత్ ఆసఫ్‌నగర్‌లో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవంచేస్తూ సామాన్య మానవుని మూల అవసరాలు తీర్చబడనిదే స్వాతంత్ర్యం అతనికి అర్థరహితమన్నారు.

మాజీ సైనికుల కాలూకు 50 మంది స్త్రీలకు ఉద్దేశించబడిన ఈ అగ్గిపెట్టెల కర్మాగారం వర్ధాస్త్రీలు జయటకు రాకుండానే యింటి దగ్గర కూర్చుని కూడ పనిచేయడానికి అవకాశమిస్తుంది.

శ్రీ పంత్ తన ప్రసంగంలో దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం ప్రజల జీవనస్థాయిని పెంపొందించడం ప్రభుత్వ తొలికర్తవ్యమన్నారు. ఉద్యోగం మానవుని మూలావసరం. మనస్సు పరిశుభ్రంగా వుండడానికి అతని జీవిక, మానసిక అభివృద్ధికి అవశ్యవసరం. సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణంలో అందరికి పని కల్పించాలి. పెద్ద ఫ్యాక్టరీలలో మిషన్లు ఎక్కువ మనుష్యులు తక్కువ వుంటారు. అందువలన చిన్న ఫ్యాక్టరీలు అవశ్యవసరం.

కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ హయిద్రాబాద్‌కు మరో రెండు ఫ్యాక్టరీలకు సిఫారసు చేయవలసిందిగా కోరుతానని శ్రీపంత్ మంత్రి వినాయక రావుకు హామీ యిచ్చారు.

ఇంతకుముందు ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు సాంఘిక సంక్షేమబోర్డు హయిద్రాబాద్‌శాఖ కృషిని సమీక్షించారు.

వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ ప్రసంగిస్తూ ఇదేగాక మునసబ్‌దార్లకు రోజుగ్రాంటులు నిలిచిపోయిన వారి కొరకు ఒకటి, తక్కువ ఆదాయం వచ్చేవారి భార్యలకు ఒకటి మొత్తం మరో రెండు అగ్గిపెట్టె ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించినదన్నారు. అందు ప్రతి ఫ్యాక్టరీకి రు 3 లక్షల 20వేలు ఖర్చవుతుంది. ఈ విషయంలో శ్రీమతి దుర్గాబాయ్ సహాయం చేసేటట్లు కోడ్పడాలని శ్రీపంత్‌ను కోరారు.

రాజేంద్రనగర్‌కు ప్రారంభోత్సవం

శ్రీ పంత్ నేటి సాయంత్రం హైద్రాబాద్‌కు 12 మైళ్ళ దూరంలోగల హిమాయత్‌నగర్ ప్రాంతానికి "రాజేంద్రనగర్"అనినామకరణంచేస్తూ వ్యవసాయ మే ముఖ్య వృత్తిగా గ్రామాలలో నివసించు దేశంలోని 90 శాతి గ్రామ వాసుల అభివృద్ధి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు.

"గ్రామాలు నిర్లక్ష్యం చేయబడితే దేశాభ్యున్నతి సాధ్యంకాదు. అందువలనే గ్రామాల పునరుద్ధరణకు ప్రజల్ని సుఖపరచడానికిగాను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కమ్యూనిటీ ప్రాజక్టులు, జాతీయ విస్తరణ బ్లాకుల రూపంలో అనేక ప్రణాళికలు సంకల్పించబడినవి"అని శ్రీపంత్ అన్నారు.

రాజేంద్రనగర్‌లో వ్యవసాయ కళాశాల నిర్మించ సంకల్పించిన ప్రదేశం, వ్యవసాయ పరిశోధన కేంద్రం కమ్యూనిటీ ప్రాజక్టు శిక్షణ కేంద్రం, పశుపోషణ, డైరీ ఫారంలను కల్గి వుంది,

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ పేరిట ఈ ప్రాంతానికి నామకరణం చేయడం చాల సముచితంగా వుందని హోంమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు వందన సమర్పణం చేస్తూ యిటీవల హైద్రాబాద్‌లో పర్యటించిన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ హైద్రాబాద్‌ను, దానిప్రజల్ని మెచ్చుకొన్నారనడానికి యిక్కడ రాష్ట్రపతి నిలయాన్ని ఏర్పాటు చేసుకోవడమే నిదర్శనమని అన్నారు. పండిట్ నెహ్రూకు "జయహిందు" అని శ్రీ పంత్‌ను ముఖ్యమంత్రి వర్ణించారు.

ఇంతకుముందు వ్యవసాయ మంత్రి డా॥ చెన్నారెడ్డిగారు శ్రీ పంత్‌ను రాజేంద్రనగర్ కాలనీకి ప్రారంభోత్సవం చేయవలసిందిగా ఆహ్వానించారు.

నిజాంతో భేటి

శ్రీ పంత్ నేటి సాయంత్రం కింగ్‌కోఠీలో హైద్రాబాద్ రాజప్రముఖ్ నిజాంతో సుమారు 40 నిమిషాల పాటు ఆయనతో గడిపారు.

ఉదయం నిజాం పెద్ద కుమారుడు బీరారు యువరాజు లేక్‌వ్యూ అతిథి గృహంలో శ్రీ పంత్‌ను కలిసి సుమారు 20 నిమిషాల పాటు చర్చలు జరిపారు.

సాయంత్రం రిజు హౌజ్‌లో వద్ద శ్రీ పంత్‌కు హయిద్రాబాద్ వ్యాపారవర్గం విందు దీసినది. అఖిల హయిద్రాబాద్ వ్యాపార సంఘాధ్యక్షులు శ్రీ పన్నాలాల్ పిట్టి శ్రీ పంత్‌కు పూలమాలాలంకృతుల్ని చేశారు.

గోవాలో విప్లవకారుల చర్యలు

నలుగురు ఐరోపీయ సైనికుల హత్య, ఒక జీప్ కారు దగ్ధం

బెల్గాం, ఆగస్టు 27

గతసోమవారంనాటి రాత్రి రహస్య విప్లవకారులు నలుగురు యూరోపియన్ సైనికుల కాల్చివధించారని ఒక మిలిటరీ జీప్ కారును తగులబెట్టారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. గోవాలోని పోర్చుగీస్ అధికారులను అంతం చేయడానికి పోర్చుగీసుల రాక్షసకృత్యాలను ప్రతీకారం తీర్చడానికి రహస్యవిప్లవకారులు క్రమ చర్యల అవలంబించారు. గోవా ఉత్తర దక్షిణ భాగాలలో రహస్యవాదులనగా పోర్చుగీస్ పోలీసుల నుండెల్లో గుబులుగా ఉన్నది.

వాల్‌పోయిలుండి రానాపక ఈ జీప్ వెళ్ళుచుండగా పాంచిన్న విప్లవకారుడు డ్రైవర్‌ను కాల్చివేశారు. దానితో కారు వెళ్ళి ఒక చెట్టుకు ఢీకొన్నది. గాయపడిన మిగతా నలుగురు సైనికులపైకి తీసి విప్లవకారులు కాల్చివేశారు. మీపద్ద లభించిన ఆయుధాలను అందుకుందుసామాగ్రిని తిరుగుబాటుదారులు తీసుకొన్నారు.

ఇన్సూరెన్స్ ఉద్యోగుల సభలు

కలకత్తాలో 29, 30, 31 తేదీలలో

బొంబాయి, ఆగస్టు 27

అఖిలభారత ఇన్సూరెన్స్ ఉద్యోగుల సభ ఈ నెల 29, 30, 31 తేదీలలో కలకత్తాలో సమావేశమై వేతన సవరణ స్కేళ్ళు సర్వీసు పరిస్థితులు మొదలగు అంశాల విచారణకై అఖిలభారత ఇన్సూరెన్స్ ట్రిబ్యూనల్‌ను నియమించాలనే ప్రభుత్వాన్ని కోరగలదు.

అఖిలభారత ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీరాజన్‌పటేల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. కేంద్రప్రభుత్వ మాజీ కార్మిక మంత్రి జి. వి. గిరి ఈ సభలను ప్రారంభోత్సవం చేస్తారు. ఇన్సూరెన్స్ పరిశ్రమను గూర్చి జాతీయ ట్రిబ్యూనల్ విచారించాలని ఇన్సూరెన్స్‌కంపెనీల జాతీయం చేయాలని ఈసభలందు కోరడం జరగనుంది.

ఆలిండియా ఓరియంటల్ కాన్ఫరెన్స్

హైద్రాబాద్, ఆగస్టు 26

అఖిలభారత ప్రాచ్య విద్యా విపశ్చిత్సమ్మేళనం (ఓరియంటల్ కాన్ఫరెన్స్) పదునెనిమిదవ సమావేశము 1955 డిసెంబరులో ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారి అధ్యక్షతన జరుగనున్నది. ప్రాచ్య విద్యా పారంగతులుండలు 1955 అక్టోబరు 15 వ తేదీలోగా రూ. 10 చెల్లించి సభ్యులు కావలసిందిగా కోరబడుచున్నది. సభ్యులకు చిదంబరం వెళ్ళి వచ్చుటకు రైల్వేకన్సెషను సౌకర్యము కల్పించబడుతుంది.

సభ్యత్వరుసుము తామువదనే పరిశోధక వ్యాసములు పై తేదీలోపుగా పంపవలసి ఉంటుంది. సభ్యత్వపరఖాస్తులకు, ఇంగ్లీషులో 18 వ అఖిలభారత ప్రాచ్య విద్యా పరిషత్సహకేత స్థానిక కార్యదర్శిపేర, అన్నామలై విశ్వవిద్యాలయం. అన్నామలైనగరము అని ఆయనవ్రాయవలసి ఉంటుంది

శ్రీపంత్ విజ్ఞప్తి

'రాష్ట్రాల పునర్నిర్మాణం పరిపాలనకు సంబంధించినది మాత్రమే'

హైద్రాబాద్ ఆగస్టు 27

కేంద్ర ప్రభుత్వ హోంమంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ నేటిరాత్రి పాలంజీలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కుల, మురాతత్వాలను విడనాడి దేశనిర్మాణానికి ఐక్యతతో పనిచేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు. కార్యకర్తలమధ్య అభిప్రాయ భేదాలు రావడానికి తాను వ్యతిరేకించనని అయితే ఈ విభిన్న అభిప్రాయాలు ముఖ్య సమస్యలపై తలెత్తవచ్చునుగాని కుల వర్గ మురాల ప్రాతిపదికపై కాదని ఆయన హెచ్చరించినట్లు తెలుస్తున్నది



రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదిక విమైత్రుటుందాఅని ఊహాగానాలు చేస్తూ తమ శక్తిని వృధాపుచ్చవలదని శ్రీపంత్ కాంగ్రెసువాడుల్ని కోరారు. రాష్ట్రాల పునర్నిర్మాణం పరిపాలనా సౌలభ్యానికి సంబంధించిన విషయమని, ఒక నిర్దిష్ట గ్రామం ఈ రాష్ట్రంలో చేరుందా, లేక ఆ రాష్ట్రంలోనా అనేది ముఖ్యం కాదని, అందరం మొదట, చివరా కూడా భారతీయులమేనని ఆయనన్నారు. త్వరలో కమీషన్ నివేదిక రాగానే ప్రభుత్వం దానిపై నిర్ణయంతీసుకొంటుంది.

బహుభాషా ప్రాంతమైన హయిద్రాబాద్‌ను ప్రస్తావించి యిక్కడ శాంతి, సామరస్యాలతో జీవిస్తున్న ప్రజల్ని అభినందించారు. దీనిని యితరులు అనుసరించాలి.

రాష్ట్ర కాంగ్రెసులో విభేదాలను కుల, వర్గాలపై సంకుచిత తత్వాలపై ఆధారపడిన మురాలను ప్రస్తావించి కొన్ని సమస్యలపై జాతీయదృక్పథంగా అభిప్రాయభేదాలు రావచ్చునని, కాని కుల, మురాతత్వాలపై కాంగ్రెసువాదులు భిన్నించడం తాము నిర్మించ సంకల్పించిన సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణానికి గొడ్డలిపెట్టు అవుతుందని అన్నట్లు తెలుస్తున్నది. బ్రాహ్మణుడుగానగాని మరోకులంలోగాని పుట్టడం అక్షమలోపం కానప్పుడు ఈ మురాలు ఎందుకు అని ఆయనప్రశ్నించారు.

కాంగ్రెసు ప్రభుత్వాలు ఒకోక్కప్పుడు ప్రజలకు యిష్టంకాని పనుల్ని పన్నులు చేయవలసి వస్తుంది. కాంగ్రెసువాదులు వాటి ఆవశ్యకతను ప్రజలకు నచ్చజెప్పేనైతిక ధైర్యాన్ని కలిగివుండాలి. అది వారిని సరళమార్గంలో నడుపుతుంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్ర సమూనాలను పరిస్తావించి పూర్తి భారాన్ని కేంద్రంపైనే విసువక స్థానికంగా కూడా ధనాన్ని సమకూర్చుకోవాలని శ్రీపంత్ అన్నారు.

గోవా సమస్యను పరిష్కరించి త్వరలో గోవా ఇండియాలో భాగం కావలసని ప్రధానిసెహ్రూ ఆశాభావాన్ని అలపరిచారు. కొన్ని రాజకీయ పక్షాలు ఈవిషయంలో కాంగ్రెసును మార్గభ్రష్టత చెందకున్నాయని హెచ్చరించారు.

ప్రభుత్వాన్ని విమర్శించకుండా విమర్శలోపాలని సరిదిద్దాలని నిర్మాణ కృషిలో ఎక్కువ శ్రద్ధచూపాలని ఆయన కాంగ్రెసువాదుల్ని కోరారు.

ఈసమావేశానికి కాంగ్రెసు ఎం.పి.లు, ఎం.ఎల్.ఏలతో సహా రాష్ట్ర మంతటినుండి 600 మంది కాంగ్రెసు కార్యకర్తలు ముఖ్యమంత్రి శ్రీరామకృష్ణారావుగారు, పి.సి.సి. అధ్యక్షులు శ్రీకె.వి.నరసింగరావుగారు హాజరైనారు.

ఇండియా పాకిస్తాన్ వ్యాపార ఒడంబడిక

బెంగాల్ సరిహద్దులో ఉభయదేశాల మధ్య వ్యాపారాభివృద్ధికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

నేడు ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలు ధృవపరిచిన ఇండో-పాకిస్తాన్ వ్యాపార ఒడంబడికలో తూర్పు బెంగాల్ సరిహద్దు వ్యాపారానికి ప్రత్యేక సదుపాయాలు, ఫిల్మ్ వ్యాపారంలో ప్రత్యేక ఏర్పాట్లు అనేవి రెండు ముఖ్య అంశాలు

కలకత్తాలో 1954 తేదీన కరాచీలో సంతకాలు చేయబడిన ఈ ఒడంబడిక నిన్నటి 1వ తేదీనుండి అమలుకు వస్తుంది.

ఇండో-పాకిస్తాన్ సరిహద్దులోని ఒక ప్రక్క తూర్పుబెంగాల్ పైపున, రెండవప్రక్కన పశ్చిమబెంగాల్, బీహార్, అస్సాం, త్రిపుర వైపుకనున్న సరిహద్దు ప్రజలకు కొన్ని నిత్య అవసరవస్తువులు కొనుగోలుకు అవకాశం యివ్వాలని ఈ ఒడంబడిక సూచిస్తున్నది.

సరిహద్దు వ్యాపారాన్ని కొనసాగించేవారికి "ఎ" తరగతి పాసులుండాలి

ఇండియాలోని పాకిస్తాన్‌కబోర్డు మైకా, ఆయుర్వేద, యూనాని మందులు, పొగాకు, రసాయనాలు,సినీమా ఫిల్ములు మొదలగునవి ఎగుమతి అయ్యే వస్తువులు.

పాకిస్తాన్‌లోని ఇండియాకు దిగుమతి అయ్యేవస్తువులో ముడి జనుము, చర్మము, తమలపాకులు, దేవదారు, పోక చెక్కలు, ముత్యాలు, రాక్‌సాల్టు, సినీమా ఫిల్ములు వుంటాయి. ఉర్దూ, బెంగాలీ, ఇంగ్లీషు, అరబిక్ పుస్తకాల రవాణాకూడ ఉన్నవి దేశాల మధ్య ఏర్పాటు జరిగింది.

ప్రధాని రిలీఫ్ ఫండ్‌కు సోవియట్ రెడ్‌క్రాస్ సంస్థచే రు. 1 లక్ష విరాళం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

సోవియట్ రష్యాలోని రెడ్‌క్రాస్ సంఘాలు, రెడ్ క్రాసెంట్ సొసైటీలు కలసి భారత ప్రధాని రిలీఫ్ నిధికి రు. 1 లక్ష విరాళమిచ్చినవి.

ఇండియాలోని రష్యా ప్రతినిధి జి. ఎల్. అషుకోవ్ భారత విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. కె. చందాలకలసి ఈ విరాళాన్ని ప్రకటించారు.

రష్యా రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షులు ప్రా॥ జి ఏ మిఖైలోవ్ ఈ డబ్బును పంపిస్తూ కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రిణి శ్రీమతి అమృతకౌర్‌కు ఒక టెలిగ్రాం యిస్తూ పరస్పర ప్రతినిధులకు కలసి విచారాన్ని తెలియజేశారు.

జె. వెంకటేశం తిరిగిరాక

సికింద్రాబాద్, ఆగస్టు 27

104గురు హయిద్రాబాద్ సత్యాగ్రహులకు నాయకత్వం వహించి గోవాలో సత్యాగ్రహంజరిపిన శ్రీ జె వెంకటేశం ఎం.ఎల్.ఏ.గేడు పూనానుండి రైలులో యిక్కడికి తిరిగి వచ్చారు. ఈబట్టు ఉపనాయకుడు శ్రీ కుర్షీద్ కూడా తిరిగి వచ్చారు.

శ్రీ వెంకటేశం కాళ్ళుచేతులపై కట్లున్నవి. పోర్చుగీసు శిరాకిత్తులలో తీ దెబ్బలతో ఆయనకు గాయాలుతగిలినవి.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వారికి ఘనస్వాగతం యివ్వబడింది.

వెంకటేశం, కుర్షీద్‌లు గోవాలో పోర్చుగీసువారి అమానుషకృత్యాలు కళ్ళారాచూచారు. పోర్టుగీసువారి అమానుషకృత్యాలు ప్రపంచానికి రోషాన్ని కలిగించినవి అని వారు పత్రికా విలేకరులతో చెప్పినట్లు తెలుస్తున్నదన్నారు.

అక్టోబరు 2 వ తేదీన గోవాలో ప్రవేశించే సత్యాగ్రహులలో చేరాలనే వాంఛను వీరు వెలిబుచ్చారు.

పిడుగుపాటుకు నలుగురి మరణం

నాగపూర్, ఆగస్టు 27

గోండియాకు 8 మైళ్ళదూరంలో గల బిరోడి గ్రామంలో పిడుగుపాటుకు నలుగురు చనిపోయారు. చనిపోయిన వారిలో ఒక పురుషుడు, ఒక స్త్రీ, 8 పిల్లలు కాలేజీ, నూతనంగా జన్మించిన ఒక శిశువు వున్నారు.

ఆంధ్ర రాష్ట్ర ద్వితీయ ప్రణాళిక

కర్నూలు, ఆగస్టు 27, ఆంధ్ర మంత్రివర్గం నిన్న గవర్నరు శ్రీ సి ఎం త్రివేది అధ్యక్షతలో సమావేశమై ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను చర్చించినది. ఆంధ్ర రాష్ట్రానికి రు. 240 కోట్ల ముసాయిదా ప్రణాళిక కేంద్రం ఆమోదం తెలుపగల దని ఆశాభావాన్ని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు వెలిబుచ్చారు ప్లానింగ్ కమీషన్ ఆంధ్ర రాష్ట్రానికి కాల్పనికంగా రు. 10 కోట్లను కేటాయించిందట. అధనం రు. 175 కోట్లనైనా ఈ ప్రణాళికకు కేంద్ర కేటాయిస్తుందని ఆంధ్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. నందికొండ, తుంగభద్ర హైలెవెల్ కాలువ ప్రణాళికలకయ్యే మొత్తం ఖర్చంతా కేంద్రమే భరించాలని ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారన్నారు.

ప్రకాశంగారి జన్మదినోత్సవం

విజయవాడ, ఆగస్టు 27

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 87వ జన్మదినోత్సవం స్థానిక కాంగ్రెసు, ప్రజా, ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులచే యిక్కడ వైభవంగా జరుపబడింది. ఆయనకు దీర్ఘజీవితాన్ని వాంఛిస్తూ దేవాలయాలలో పూజలు ఆచరించబడినవి.

జాతీయ కార్యవర్గానికి - నగర పి. ఎస్. పి. మద్దతు

ప్రజాసోషలిస్టుపార్టీ నగర కార్యవర్గం మంగళవారం రోజున సమావేశమై డా॥ రామమనోహర లోహియా, పి. వి. జి. రాజుగారల కార్యకలాపాలను తీవ్రంగా విమర్శించి జాతీయ కార్యవర్గానికి తమ సంపూర్ణ సహకారాన్ని ప్రకటించారు. పి.వి.జి. రాజు ఆంధ్ర పి-ఎస్-పి కార్యవర్గానికి వుంటే దురోపార్టీ నిర్మాణానికి ఏర్పాట్లు చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. నగర పార్టీకి శ్రీ పిఠాపురపు కృష్ణమూర్తి కార్యదర్శిగా నండూరి లక్ష్మీనారాయణ, డా॥ లక్ష్మణరావు సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు

నెహ్రూ అస్సాం ప్రయాణం

వరదప్రాంతాల ఐదు రోజులు పర్యటించడానికి

కొత్తఢిల్లీ, ఆగస్టు 27

ప్రధాని నెహ్రూ అస్సాం రాష్ట్రంలోని వరదల పరిస్థితిని విచారించుటకై నేడు ఐదురోజులు అస్సాంలో పర్యటింపబోవుచున్నారు ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వంతో ప్రధాని ఈ రాష్ట్ర ప్రాంత వ్యవహారాలపై చర్చిస్తారు. వీరు ఢిల్లీకి సెప్టెంబర్ మొదటి తేదీన బాపస్ వస్తారు. (యు-పి-ఐ)

రైల్వేల ఎస్టిమేట్ కమిటి

హయిద్రాబాదుకు రాక

హయిద్రాబాదు, ఆగస్టు 27

పార్లమెంటు బలవంత్‌రాయి మెహతా అధ్యక్షతన ఏర్పాటుచేసిన రైల్వే అంచనాల సబ్‌కమిటి హయిదరాబాద్‌కు వచ్చినది. ఇది సికింద్రాబాద్ డివిజన్‌లో రైల్వేల పనిచేయు విధానాన్ని పరిశీలించి విచారణచేయగలదు.

ఈ కమిటి ఇక్కడి పనిని పూర్తిచేసుకొని నేడు బొంబాయికి వెళ్ళిపోగలదు.

ఆగస్టు 23 వ తేదీ ఉదయం

పదిగంటలకు బూర్గు మహాదేవ్ హాలులో శాంతి మహాసభ

కార్యక్రమాన్ని సిద్ధపరచుటకై సమావేశం జరుగగలదు. ఈ సందర్భములో ఒకఆహ్వానమిలేగూడా ఎవ్వరుచబడినప్పటికి

నూతన బెంగుళూరు ఉప్పాడ చీరెలు.
for Quality Fabrics Shop at 'SAREES' A SPECIALITY
VIJAY SALES Emporium

సైకిల్‌పై ప్రపంచ పర్యటన

నగరానికి స్వీడిష్ యువకుని రాక

హయిద్రాబాద్, ఆగస్టు 26

సైకిల్ మీద ప్రపంచయాత్రచేస్తున్న స్వీడన్ దేశస్తుడు విండ్రాత్ (23సం) అనువాకడు ఈరోజు హయిద్రాబాద్ చేరాడు- ఇన్నటి కాకడు 7 నెలలైతున్న సైకిల్‌మీద పర్యటించి యున్నాడు- స్వీడన్‌లో ఆతడు ఇదివరకొక రైల్వే కార్మికుడు.

విండ్రాత్ 1954 జనవరి 31 న స్వీడన్‌లో బయలు దేరాడు. మరో 18 నెలలలో తన పర్యటనను జరిపి స్తానని ఆతడన్నాడు. ఇక్కడనుండి రోజులుండి విండ్రాత్ తన ప్రపంచపర్యటనపై బయలుదేరి వెళ్ళుతాడు.

(ఎ-ఎన్-ఎస్)

హైద్రాబాదు రాష్ట్ర గౌరవ కుటుంబీకులు మరియు హైద్రాబాదు పట్టణ గౌరవ మహిళల యొక్క

సమూహము

ఇవుడు మా వైపు ఆకర్షింపబడుచున్నది. ఎందుకన వీరికి తెలియును. మా నూతన షోరూం

జనతా ఆప్టీషియన్స్

లో అన్ని సౌకర్యములు సమకూర్చబడినవి.

ఇవి రాష్ట్రపు ఏ కంటిఅద్దముల నిపుణుడు సమకూర్చజాలడు, రోడ్డు జననంకీర్ణతలేక ప్రశాంత ప్రదేశములో కూర్చొని తమ కండ్ల పరీక్షల ఉ॥ 10 నుండి 1 గం॥ వరకు మరియు సా॥ 3 నుండి 8 గం॥ వరకు.

రాష్ట్రపుపురాతన కంటివైద్య, నిపుణులగు,

డాక్టర్

ఎస్. ఎం. లుఖ్మాన్

గారితో సంప్రదించండి.

మేనేజర్ షోరూం, కార్ఖానా

న్యూ వసంతవిహార్ లాజ్ (హోటలు మరియు నివాస స్థలము) ఎదుట మురళీధర్ బాగ్ లైన్ బర్కామేల్ పెట్రోలు పంపు ఎదుట, నిజాంషాహీ రోడ్ [బల్దా]

టెలిఫోన్ నెం. 5277.

హెచ్చరిక.- మా ప్రఖ్యాతిని ఊతగా గొని లాభపడుటకు మా ప్రాంతాన అనేకులు క్రొత్త షోరూంలు నెలకొల్పినారు కావున మా షోరూంలో ప్రవేశించినపుడు బోర్డు పైడా॥ లుఖ్మాన్ గారిపేరు తప్పక చదువుకొనుడు మోసపోవలదు.

ఏనుగు మార్కు

బూట్ పాలిష్

ఇవాటర్ ప్రూఫ్ బూట్లకు, చెప్పులది మరియు ఇతర పాదరక్షలకు వాడిన ఎక్కువకాలము మన్నుతుంది.

నాట్ సిడరీ ఇండస్ట్రీస్ కం॥ (ఇండియా) లిమిటెడ్.

పెంబరీ మిల్స్, ఎదుట.

బొంబాయి 3-3

ఫోన్: నెం 60605

శుక్లపక్ష సం॥ అధిక భాద్రపద శు॥ ౧౦ ఉ 7-18 మూల ప. 12-0 ప. వ. 10 34 మొ॥; 13 0 వరకు. రా. వ 11-55 మొ॥, 1 41 వరకు.

(ఏకాదశీ సోమవారము ఉ. 9-13 పూజ ప. 3-47 రా. వ 12-30 మొ॥ 2-14 వరకు. జుత్రయ ఏకాదశి)

యుగము మారినది

నేడు వేలకొలది మంది దానమిస్తున్నారు. యుగము మారిపోతున్నదనుటకు ఇది గుర్తు. మంచి గాలి మళ్ళీ సోకుచున్నది. స్వరాజ్యము రాగానే హిందూ, ముసల్‌మాన్ తగాదాలు రేగినవి. ఆరు మాసములలో అంతమై పోయినవి. అనగా చెడ్డ గాలి సోకి, కొంత కాలానికి అదిగూడా పోయినది. మంచి చెడ్డల మధ్య ఘర్షణ సర్వదానంభవము కాని విజయము మంచికే లభిస్తుంది.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఆగస్టు 28 ఆదివారము

లాతూరు పరిస్థితి

ఉస్మానాబాదుజిల్లా లాతూరు తాలూకాలో అధిక వర్షాల వల్ల ప్రజలకు విశేషమైన నష్టము కలిగి అతిక్లిష్ట పరిస్థితి యేర్పడినట్లు వార్తలు అందుచున్నవి. లాతూరు తాలూకాలో సగటున సంవత్సరానికి 28 అంగుళాల వర్షం కురుస్తుంది కాని యీ సంవత్సరం అప్పుడే 56 అంగుళాల వర్షం కురియుట వలన వరదలు ప్రవహించి సుమారు 15 వందల యిండ్లు కూలిపోయి, ఆరువేలమంది నిరాశ్రయులైనారు. గ్రామాలలో గృహాలన్నియు నీటిమయమై నగానికిమించిన ప్రజా నీకానికి నిలువ నీడలేక ఖరీఫ్ పంటలతోపాటు పశుగ్రాసం కూడా వరదలలో ప్రవహించి పోవుట వలన విషమ పరిస్థితి యేర్పడినట్లు తెలుస్తున్నది.

గోదావరి వరదలు వచ్చినపుడు రెవెన్యూ మంత్రిగారు వెంటనే ఒక రెవెన్యూబోర్డు మెంబరును అచటికంపి తాము స్వయంగావెళ్ళి మన ప్రాంతపు వరదబాధితులకే గాక ఆంధ్ర ప్రాంతంవారికిన్ని సహాయము చేయించియుండిరి. ఇప్పుడు కూడా ప్రభుత్వంవారు సత్వర చర్యలు గైకొని లాతూరు తాలూకా ప్రజలకు సర్వ సహాయము చేసి సాధ్యమైనన్ని నదుపాయాలు కల్పించ గలరని మేము ఆశిస్తున్నాము లాతూరు వరదలు గోదావరి వరదలంత బ్రహ్మాండమైనవి గాకపోవచ్చును. కాని నిరాశ్రయులై జీవనాధారాలు గోల్పోయిన ప్రజలలో యెట్టి భేదముండదు. ప్రభుత్వ లాంఛనాలు కొంత వరకు సడలించి సత్వర సహాయాన్ని జేయుట అవసరం. దీనితోపాటు భూసిస్తు మాఫీ యిచ్చుట, నష్టపడిన రైతులకు తక్కావీలిచ్చుట, ప్రజానీకానికి తిరిగి పంటలు వచ్చేవరకు ఉద్యోగం కల్పించుట ప్రభుత్వ కర్తవ్యాలు బాధ్యతగల ఉన్నతాధికారిచే వదేశీలన జరిపించి ఆ ప్రాంతాలలో నివసించుచున్న ప్రజానీకానికెట్టి యిబ్బంది కల్గకుండా చూడవలసి యున్నది.

ఈ సందర్భంలో హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాల అనధికార ప్రజాసంస్థలు ముందుకువచ్చి వరదబాధితులకు సహాయం చేయగలరని నమ్ముచున్నాము.

ప్రణాళికలు: విద్యార్థులు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను సిద్ధముచేయుటయందు ప్లానింగ్ కమిషన్‌వారు కాలేజీ విద్యార్థుల మరియు అధ్యాపకుల సహకారాన్ని, సలహాలను అర్థిస్తున్నట్లు తెలియ వస్తున్నది. ప్రణాళికలు సిద్ధం చేయుటకై ప్లానింగ్ కమిషన్ తొక్కుతున్న యీ క్రొత్త పంథా ద్వితీయ పంచవర్ష ప్రణాళికను మరికొంత ఆచరణ యోగ్యం చేయగలదు. 1955 నవంబరు ఆఖరువరకు సిద్ధమవుతున్న చిత్తు ప్రణాళిక వెలువడినపిదప కాలేజీలు మరియు విశ్వవిద్యాలయాలు దాన్ని పరిశీలించే అవకాశం లభింపగలదట. నేడు కాలేజీలలోనున్న విద్యార్థులకు ద్వితీయ ప్రణాళికపట్ల ఆసక్తి కల్పించుటవలన రేపు వారు జీవితములో ప్రవేశించగానే ప్రణాళికను అమలువరచుటకై అధికారశక్తి ప్రదర్శించగలరు.

విద్యా సంస్థలలో విద్యార్థులు మరియు అధ్యాపకులు కలసి "ప్రణాళికా సంఘాలు" యేర్పాటుచేసి తమ స్టేట్లకు గాని, మొత్తం దేశానికిగాని సంబంధించిన సమస్యలను చర్చించి ప్లానింగ్ కమిషన్‌కు తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చును.

ప్రజాభిప్రాయాన్ని గైకొనుటకై ప్లానింగ్ కమిషన్ యింత తాత్రయ పడుచుండ హైద్రాబాద్ ప్రభుత్వం మన పార్లమెంటుసభ్యులెన్నివర్యాయములుకోరినా వారికి స్టేటు యొక్క చిత్తు ప్రణాళికను అందజేయుటలేదు. అది అందని కారణాన పార్లమెంటు సభ్యులు తమ సమావేశాన్ని వాయిదా వేసుకోవలసి వచ్చింది.

పశ్చిమ పాకిస్థాన్ బిల్లు

లీగ్ యునైటెడ్ ఫ్రంటుల మధ్య రాజీ

కరాచి, ఆగస్టు 27

ముస్లింలీగ్ మరియు యునైటెడ్ ఫ్రంట్ల కేంద్ర పార్లమెంటరీ పార్టీలు పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ బిల్లుపై ఒక అంగీకారానికి వచ్చాయని తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ బిల్లు పాకిస్థాన్ రాజ్యాంగ సభముందుకలదు.

ఈపార్టీల జాయింట్ సబ్‌కమిటీ తన సిఫారసుల రచనను పూర్తి చేసినది. ఇవి ఉభయపార్లమెంటరీ పార్టీలనమోదానికి అందచేయబడగలవు.

(యు-పి-ఐ-)

భారత స్టేట్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్

న్యూఢిల్లీ, ఆగస్టు 26

భారత స్టేట్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరుగా కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి ఎం. ఆర్. భిడే (ఐ. సి. ఎస్) నియమింపబడ్డారు.

పరమాణుశక్తి పదార్థాలు

ఆరు రాజ్యాల సభ్యులుగల కార్యవర్గం చర్చలు

జెనీవా, ఆగస్టు 27

ఆరురాజ్యాల పరమాణుశక్తి శాస్త్రవేత్తల కార్యవర్గంవారు సంభాషణలు జరిపారు. అంతర్జాతీయ పరమాణుశక్తి సంఘానికి ఆయా దేశాలు విరాళంగా ఇచ్చే పదార్థాల శాంతియుత ప్రయోజనాలకు మరియు వినియోగించబడు తాయనే హామీకలిగే నిమిత్తం ఏ మార్గం అనుసరించాలో అన్వేషించడానికై వారు ప్రయత్నాలుచేస్తున్నారు.

ఈ సంఘంలో ప్రతినిధులు వున్న దేశాలు ఇవి. కెనడా, బ్రిటన్, ఫ్రాన్సు, చెకోస్లావేకియా, రష్యా, అమెరికా ఈ కార్యవర్గ సభ్యుల సమావేశంనిన్న ప్రారంభమయింది.

ఈలక్ష్యానికి సమాప్తమైన అంతర్జాతీయ పరమాణుశక్తి సమావేశాన్ని బట్టి ఈ సంభాషణలు జరుగుతున్నాయి.

అంతర్జాతీయ పరమాణుశక్తి సంఘం పర్యవేక్షణక్రింద పరమాణుశక్తి పదార్థాలను సమీకరణ చేయాలనే ప్రతిపాదనను ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ 1953 డిసెంబరులో మంత్రిరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఉపన్యసించినప్పుడు చేశాడు.

ఈ కార్యవర్గంవారు చర్చించగల విషయాలను గురించిన అజెండాఇంకా ప్రకటింపబడలేదు. అయితే పరమాణుశక్తి పదార్థాలను కంట్రోలుచేయడానికి సంబంధించిన టెక్నికల్ అంశాల మీద చర్చలు జరుపుతున్నారని తెలుస్తున్నది.

ఇందునిమిత్తం విశ్రాంతికాలదగల దనుకుంటున్న కంట్రోలు సంఘానికి సంబంధించిన ఆర్థిక, రాజకీయ సమస్యలను వీరు చర్చించారు

భారత నౌకాదళముల చట్టపు సవరణ బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

భారతదేశంలో జలాంతర్గత నౌకాదళముల ప్రవేశపెట్టిన ప్రభుత్వ ఉద్దేశిస్తూ ప్రవేశపెట్టిన బిల్లు రాజ్యసభలో ఎట్టి సవరణలు లేకుండా ఆమోదింపబడినది. రాజ్యసభ సభ్యులు భారత నౌకాదళముల చట్టపుసవరణబిల్లును చాలా సేపు చర్చించారు.

రాజ్యసభ ఈ బిల్లును పరిశీలించుటకు ముందుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరణ బిల్లును ఆమోదించినది. (యు-పి-ఐ)

పోర్చుగీసు పోలీసులచే జాతీయవాది హింస

మెర్గాం, ఆగస్టు 27

ఆగస్టు 15 వ తేదీన తన ఇంజిపై భారత జాతీయపతాకాన్ని యెగురవేసినందుకు వాస్కోడిగామా నుండి గ్రాక్షియస్ జరి అతని సోదరులిరువురుని పోలీసులు అరెస్టుచేశారు. ఆజాద్ గోమాంతక్ దళమునకు ఈసందర్భంలో అందినవార్తలు ఈదిగువవివరాల అందిస్తున్నాయి.

ఆగస్టు 15 వ తేదీన గ్రాక్షియస్ వాస్కోడిగామాలో ఒక బహిరంగ సభలోనే గ్రాక్షియస్ భారత పతాకాన్ని ఎగురవేశారు. అతనుఇంకా వలుపురు అవతాకానికి వందనసమర్పణ గూడా చేశారు. దీనిపై పోర్చుగీసు పోలీసులు ఇతనిని, ఇతని ఇరువురుసోదరులను పట్టుకొని తీవ్రంగాకొట్టి వంజం జైలుకు పంపారు.

(యు-పి-ఐ)

ఉత్తర స్పెయిన్‌లోని అడవులు

నిప్పంటుకొనుట వలన కలిగిన నష్టం

బర్గోస్, ఆగస్టు 27

ఉత్తర స్పెయిన్‌లో అడవులందు రగుల్కొన్న అగ్నిజ్వాలలవల్ల 40 వేల ఎకరములవయిన కలప వృక్షాలు బూడిదఅయినవి. 48 గంటల సేపు కొనసాగిన ఈ దహనకాండవలన 1120 వేల డాలర్ల నష్టం కలిగింది. పశులు నాశ్రయులై వేలాది ప్రజలు, సైనికులతో సహా కృషిచేశారు.

(యు-పి-ఐ)

భారతదేశ వాణిజ్యం

1955 జులై నెల వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

భారతదేశం 1955 జులై నెలలో ప్రభుత్వపరంగాను, ప్రయివేటువ్యాపారులపరంగాను సముద్రమార్గాన, ఆకాశమార్గాన జరిపిన వాణిజ్యం వివరాలను కలకత్తాలోని కస్టమర్స్ యిన్‌టెల్లిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ శాఖవారు వెల్లడిస్తూ ఒకపత్రికా ప్రకటన జారీ చేశారు. అందులోని వివరాలు:-

వాణిజ్యం పాకిస్థాన్‌తో జరిపిన వాణిజ్యం మినహా భూమార్గాన ఇతర సరిహద్దుదేశాలతో జరిపిన వాణిజ్యం:

ఎగుమతులు 5,100 లక్షల రూపాయలు, తిరిగి ఎగుమతులు 50 లక్షల రూపాయలు, దిగుమతులు 4,000 లక్షల రూపాయలు, మొత్తం వ్యాపారము 10,149 లక్షలరూపాయిలు.

ఖజానావ్యాపారం:- కరెన్సీనోట్లు ఎగుమతి 30 లక్షలరూపాయలు, ఇతర ఎగుమతులు లేవు బంగారం దిగుమతులు 1 లక్ష రూపాయలు కరెన్సీనోట్లు దిగుమతి 76 లక్షల రూపాయలు, ఇతరదిగుమతులులేవు-

ఎగుమతుల మొత్తంవిలువ దిగుమతుల మొత్తంవిలువకంటే 151 లక్షల రూపాయలు ఎక్కువ.

భారతరక్షణ వ్యవస్థ

మంత్రి మహావీర్‌త్యాగి లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు27

రక్షణ వ్యవస్థ మంత్రి యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్ళారు. వీరు నెలరోజుల పాటు విదేశాలలోని రక్షణవ్యవస్థల పరిశీలనకై వెళ్ళుతున్నారు.

చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ మేజర్ జనరల్ చౌదరి, అడ్జిటెంట్ మాస్టర్ జనరల్ మేజర్ జనరల్ ఎస్.డి వర్మ, ఇక్కడినుండి ఆగస్టు 28 వ తేదీన యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్ళుతున్నారు భారత సైనిక ముఖ్యుడు జనరల్ శ్రీ నగేశ్ ఈవరకే లండన్‌లోఉన్నారు.

వీరు యునైటెడ్ స్టేట్సు గాని సైనిక శిక్షణ వ్యవస్థల చూడగలరు. అక్కడి సైనికఉన్నతాధికార్లతో సంప్రతింపగలరు. యు-పి-ఐ

మాన్‌సింగ్ మురా పట్టుబడి

మధ్య భారత్ హోంమంత్రిచే పోలీస్‌ల కృషివివరణ

ఇందోర్, ఆగస్టు 27

మధ్యభారత్‌లో దోపిడీదొంగల ముఠాలు విపరీతంగా నిర్మూలన చేయబడినవి, హోంమంత్రి నరసింగరావు దీక్షిత్ వివరిస్తూ గడచిన 15 సంవత్సరాలనుండి మాన్‌సింగ్ ప్రభుత్వానికి దొరకకుండా ఉన్నాడని ఇతడు దాదాపు రెండువందల మందినిదగంపి చెయ్యిదొంగతనాల కనబడితకాలంలో చేశాడని. మాన్‌సింగ్‌ప్రభుత్వానికి పట్టుబడినూడా పెక్కుమారులు తప్పించుకొని పోయినాడని ఇతన్నిగూర్చి బహువిధమైన గాథలు వివర్ణితమవని ప్రజలు భయభ్రాంతులయ్యేవారని తెలిపారు.

గడచిన రెండు సంవత్సరాలనుండి మధ్యభారత్ పోలీస్ తీవ్రకృషిచేసినది. మాన్‌సింగ్‌ను అతని ముఠావారు నిద్రాహారాలు సరిగా తీసుకొనివ్వలేదు. పోలీసులుగూడా మాన్‌సింగ్‌ను పట్టుకొనడమో లేక మరణించడమో అనే పట్టుదలతో బాగా పనిచేశారు. మాన్‌సింగ్ జూలై 17 వ తేదీకా గ్రామములో దొరుకుతూ దొరకుతూ చేయి జారిపోయినాడు పోలీసులకు. మాన్‌సింగ్ పుల్లనుట్టుకొంటే అది మెడిసిన్‌గన్ అవుతుందనే విశ్వాసంగూడ కొందరు ప్రజల్లో వివర్ణితమవినది.

హోంమంత్రి ఇంకా ఇలాతెలిపారు.

"చాంబల్ ప్రాంతంలో మాన్‌సింగ్ దాగి ఉన్నాడని ఆగస్టు 20 వ తేదీన ఒక సమాచారం అందినది. పోలీసులు ఈ పూర్తి ప్రాంతాన్ని బ్లాక్ చేసి మాన్‌సింగ్‌ను పట్టుకొన ప్రయత్నించారు. అప్పుడూనూడ ఇతడు చేయిజారి పోయినాడు. మాన్‌సింగ్ ఆగస్టు 25 వ తేదీన కొంత విశ్రాంతి తీసుకొని భోజనం చేసేందుకై కార్గేకాపూరా గ్రామములో ఆగాడు. పోలీసులు బ్లాక్ కంచెనే అతనిపై దాడిచేసి ఉభయులకు జరిగిన ఘర్షణలో మాన్‌సింగ్ కాల్పులకు గురి అయినాడు.

(యు-పి-ఐ-)

పాకిస్థాన్ రాజకీయ పరిణామాలు

ఇజ్ వెస్తియా పత్రిక అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

పాకిస్థాన్ ఇటీవలి పరిణామాలపై రష్యన్ పత్రిక ఇజ్ వెస్తియాలో ఇటీవల ప్రకటింపబడిన వ్యాసమందు ఈ విధంగా వివరింపబడినది.

పాకిస్థాన్‌రాజ్యం క్లిష్టమైన అంతర్జాతీయ పరిస్థితులలో జన్మించింది. పాకిస్థాన్‌లో కొన్ని రాజకీయవర్గాలు తమదేశ ఆంతరంగిక రాజకీయ దిక్కులను విదేశాలసాయంతో పరిష్కరించుకోడానికి సహాయాన్ని కోరినప్పుడు, ప్రపంచాన్ని సైనికకూటాలుగా విభజించేవిధానాన్ని అనుసరించుమండిన అంతర్జాతీయవర్గాలు పాకిస్థాన్‌ను ఆగ్నేయఆసియా, సదీప్రశాంత్యాలలోని అటువంటి సైనిక కూటాలలో చేర్చడానికి సర్వవిధాలా కృషిచేశారు. అయితే పాకిస్థాన్ సైనికకూటాలలో చేరడం, అనుకున్నట్లుగా దేశాన్నెదుర్కొంటున్న ఆంతరంగిక రాజకీయ సమస్యలనుగాని, విదేశాంగ రాజకీయ సమస్యలనుగాని పరిష్కరించలేదు. సరికదా వాటిని తీవ్రంచేసింది. అది ఆసియాలో దానియిరుగుపొరుగుదేశాలతో పాకిస్థాన్‌సంబంధాలను చెడగొట్టింది; దేశంలో, అంతర్జాతీయ రంగంలో పాకిస్థాన్ స్వాతంత్ర్యాన్ని దృఢతరం చేయాలని వాంఛించే దేశభక్తియుత శక్తులలో సమాజమయిన వ్యతిరేకతను రగులుకొల్పింది.

ఇటీవలగా పాకిస్థాన్ ఆంతరంగిక పరిస్థితి, అంతర్జాతీయ పరిస్థితి అతి క్లిష్టంగా ఉన్నప్పటికీ తమ సూతన రాజ్యం యొక్క ప్రయోజనాలనుకాపాడడానికి పాటుపడుతున్న తమ దేశ స్వాతంత్ర్యం దృఢతరమైన రాజకీయ, ఆర్థిక పునాదిమీద నిలబడి ఉండాలని వాంఛిస్తున్న ఆరోగ్యకరమయినశక్తులు పాకిస్థాన్‌లో నడుంకట్టియుండుకు వస్తున్నాయి. ఈశక్తులబలపడుతున్నాయి. దేశంలో వాటివలనకలిగి వ్యాపిస్తుంది.

యీ సందర్భములో ఒక విషయము గమనించాలి. అది యామరీలబడ్డానికి ఉద్దేశింపబడిన సైనిక కూటాలలో పాల్గొంటూకూడా పాకిస్థాన్, శాంతి భద్రతల విషయంలో ఆసియాదేశాలను నన్నిహితంగా తీసుకువచ్చి వాటి ముఖ్య సహకారాన్ని పొందిందనడానికి ఉద్దేశింపబడిన చర్యలలో పాల్గొనడానికి సిద్ధపడలేదు. ఇండియా, బర్మా, ఇండోనేషియా, సిలోన్‌లతో కలసి పాకిస్థాన్ కొలంబో సమావేశం జరపాలని ప్రతిపాదించింది. ఆసమావేశం బాండుంగ్ చరిత్రాత్మక ఆఫ్రికా, ఆసియా మహాసభను జరపడానికి నిర్ణయించిందని జ్ఞాపక ముంచుకోవాలి- ఆ మహాసభలో పాల్గొన్న యితర దేశాలతో కలసి పాకిస్థాన్, విభిన్న రాజకీయ సాంఘిక వ్యవస్థలుగల దేశాల శాంతియుత సహజీవనపంచసూత్రాల ప్రాతిపదికగా ఒక ప్రకటనను అమోదించింది-

పాకిస్థాన్ విదేశాంగ విధానంలో వైరుధ్యాలు పాత ధోరణులకూ, క్రొత్త ధోరణులకూ సంఘర్షణను ప్రతిబింబిస్తాయి. పాకిస్తానీ పరిజన శక్తి సామర్థ్యాలలో గాఢమైన విశ్వాసం కలిగి నటువంటివన్నీ, యితర దేశాలతో ముఖ్యంగా సాంఘికవ్యవస్థల పరిసక్తి లేకుండా ఆసియా దేశాలతో శాంతియుత సహకారం ఏర్పరుచుకోవడంవల్ల పాకిస్థాన్‌కు లాభదాయకమని నమ్ముతున్నటువంటివన్నీ ద్వేషశక్తియత శక్తులక్రొత్త ధోరణులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి- గొప్ప శక్తులు పెదరొంకుంటున్నప్పటికీ క్రొత్త ధోరణులు క్రమక్రమంగా వ్యాపిస్తున్నాయని చెప్పక తప్పదు-

ఇటీవల పాకిస్థాన్ పరిభ్రమణంలో పడ్డిన సంక్షోభానికి యీ సంఘర్షణ కొంతవరకు కారణం- ముస్లింలీగు నాయకుడు సుహ్రావర్దీ నాయకత్వం వహించిన పరిభ్రమణం రాజీనామా యిచ్చింది- దానికిబదులు ముస్లింలీగు, తూర్పు పాకిస్థాన్ సంయుక్త సంఘటన పరిశీనిధులతోకూడిన ఒకమంత్రివర్గం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది- ఇంతకుముందు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగావున్న చౌదరి మహమ్మదలీ దీనికి అధిపత్యం వహించారు-

ఈ ధోరణుల సంఘర్షణ ఆర్థికవిషయాలలోకూడా కనిపిస్తుంది. పట్టిణ రాజ్యాలలో వికవక్ష ఆర్థికసంబంధాల మీద అత్యధికంగా ఆధారపడే రాజకీయ వర్గాలవారి సంకుచిత దృష్టిని యిటీవలి సంవత్సరాల అనుభవం తెల్లడించింది. వాణిజ్య సంబంధాలు గరిష్ట ప్రమాణానికి విస్తరించ జేయడమూ దేశాన్ని సైనికీకరణచేసేవిధానానికి స్వస్తిచెప్పడమూ- యిదే ప్రస్తుత పరిస్థితి నుండి బైటపడడానికి విశేష మార్గమని పాకిస్థాన్‌లో 'జనాలకి ఎక్కువ తండి వర్తకులూ పారిశ్రామికవేత్తలు నుర్తించడం మొదలుపెట్టేరని 'ఫిల్లీస్టైమ్స్' పత్రిక వ్రాసింది. ఇతర దేశాలకు, వాటి సాంఘిక వ్యవస్థలు ఎటువంటివైనప్పటికీ, గోసువార, ముడిపత్తి, ధాన్యాలు వగైరా తన సరుకులను ఆదేశాలు వాటిని కోరుకున్నంతకాలమూ పాకిస్థాన్ పంపాలని యీ వర్తకులు పారిశ్రామిక వేత్తలు అంటున్నారు. పాకిస్థాన్‌కూ యితర దేశాలకూ ముఖ్యంగా యిరుగుపొరుగు దేశాలకూ మధ్య స్నేహసంబంధాల స్థాపనకూ, తద్వారం తన విదేశాంగ రాజకీయ విధానాలు అలవడడానికి దారితీసే పాకిస్థాన్ విదేశాంగ విధానపు మూలస్థంభాలు అభినందనీయము. పాకిస్థాన్ రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం అలవడడం శాంతికి దోహదపడుతుంది.

ప్రజాస్వామ్య సక్రమ నిర్వహణకు విద్యావంతుల అవశ్యకత

పి. సి. సి. అధ్యక్షులు నరసింగరావుగారి వివరణ

హయిద్రాబాదు, ఆగస్టు 27

ప్రజాస్వామ్య సక్రమ నిర్వహణకు విద్యావంతులను ప్రజల అవశ్యకతకలదని కళాశాలలు సాలార్‌జంగ్ హాలులో హైద్రాబాదు సాయంకళాశాలవిద్యార్థులనంఘమునకు పారంభోత్సవంచేస్తూ తెలిపారు. "సాయంకళాశాల విధానమే వయోజనులకు ఉన్నత విద్యను నెలకొల్పుటకై ఉద్దేశించబడినది. భారతరాజ్యాంగం వయోజనులకు ఓటుహక్కును ఇస్తున్నది. అందరు ప్రజలకు సమాన అవకాశాలు సమాన ప్రతిపత్తి ఇచ్చుటకే ఈ అవకాశం ఇవ్వబడినది. దేశంలో అక్షరాస్యులు కొద్దిమందిఉంటే అధికారం వారిచేతుల్లోనే ఉండిపోయి ప్రభుత్వం ప్రజల కొరకు ప్రజలచే నడుపబడి ప్రజలకై ఉండాలన్న నానుడిని బూటకం కాగలదు. అందువల్ల ప్రజాస్వామ్య సక్రమ నిర్వహణకై అక్షరాస్యత హెచ్చవలెను. విద్యావంతులు దేశంలో అధికంకావలెను.

ప్రజాస్వామిక విధానంలో ప్రజల పట్ల విధులు అధికమైనవి. అధికారంలో ఉన్నవారికి ప్రజానమస్కారం సరిగా లభించినదనే వారు తమ విద్యుక్తధర్మాన్ని పూర్తి చేయగలరు. పరిజ్ఞాస్వామ్యానికి విద్య జీవకర్రలాంటిది కావున, దీనిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయుడానికి వీలులేదు. రాజ్యాంగం నిర్ణయించిన ఉచిత విద్యను గరవ ఉద్దేశిస్తున్నది. ఈ ఆశయం 1960 వరకు పూర్తి కావలెను"

శ్రీ నరసింగరావుగారు తమ ప్రసంగంలో దేశం స్వాతంత్ర్యానంతరము సాధించిన అభివృద్ధిని పేర్కొన్నారు. "అభివృద్ధిపాందిన దేశాలలో జాతీయ భావం హెచ్చినది. భారతదేశం నేడు పరివర్తనావస్థలో ఉన్నది. పాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రాతిపదికపై మనం జాతీయభావాన్ని పెంపొందించుకొనవలెను. సాయంకళాశాల విద్యార్థులు దేశపు ఆదర్శపౌరులుగారూపొందాలి అని వీరు కోరారు.

[ఎ ఎన్. ఎస్]

శ్రీ నిడదవోలు వెంకట్రావు

హయిద్రాబాద్, ఆగస్టు27

మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధిపతి ప్రొఫెసర్ ఎన్. వెంకటరావుగారు ఈరుధ్య హైద్రాబాద్‌కు వచ్చినప్పుడు వి. వి- కళాశాల తెలుగు సంఘ సమావేశంలో ప్రసంగించారు. తెలుగుభాష కవిత్వ భాషగా అభివృద్ధి కరమైనదిగా విధంగా పరిణతి చెందినదో వీరు తెలిపారు ఈ సమావేశంలో.

కళాశాల తెలుగు లెక్చరర్ అనంతమూర్తి వారిని సభికులకు పరిచయం చేశారు. సంఘ కార్యదర్శి, డి. రాధాకృష్ణమూర్తి కృతజ్ఞతాభివందనములతో సమావేశం పూర్తి అయినది.

(ఎ ఎన్.ఎస్.)

మంది అత్యధికంగా ఆశించే రాజకీయ వర్గాలవారి సంకుచిత దృష్టిని యిటీవలి సంవత్సరాల అనుభవం తెల్లడించింది. వాణిజ్య సంబంధాలు గరిష్ట ప్రమాణానికి విస్తరించ జేయడమూ దేశాన్ని సైనికీకరణచేసేవిధానానికి స్వస్తిచెప్పడమూ- యిదే ప్రస్తుత పరిస్థితి నుండి బైటపడడానికి విశేష మార్గమని పాకిస్థాన్‌లో 'జనాలకి ఎక్కువ తండి వర్తకులూ పారిశ్రామికవేత్తలు నుర్తించడం మొదలుపెట్టేరని 'ఫిల్లీస్టైమ్స్' పత్రిక వ్రాసింది. ఇతర దేశాలకు, వాటి సాంఘిక వ్యవస్థలు ఎటువంటివైనప్పటికీ, గోసువార, ముడిపత్తి, ధాన్యాలు వగైరా తన సరుకులను ఆదేశాలు వాటిని కోరుకున్నంతకాలమూ పాకిస్థాన్ పంపాలని యీ వర్తకులు పారిశ్రామిక వేత్తలు అంటున్నారు. పాకిస్థాన్‌కూ యితర దేశాలకూ ముఖ్యంగా యిరుగుపొరుగు దేశాలకూ మధ్య స్నేహసంబంధాల స్థాపనకూ, తద్వారం తన విదేశాంగ రాజకీయ విధానాలు అలవడడానికి దారితీసే పాకిస్థాన్ విదేశాంగ విధానపు మూలస్థంభాలు అభినందనీయము. పాకిస్థాన్ రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం అలవడడం శాంతికి దోహదపడుతుంది.

గోవాపట్ల సిలోన్ విధానం

పాకిస్థాన్‌వలె తప్పుగాలేదని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27

గోవాపట్ల సిలోన్ అనుసరిస్తున్న విధానం సరియైనది. అది పోర్చుగీస్ ప్రభుత్వానికి ప్రోత్సాహకరంగాలేదు అని భారత విదేశాంగ మంత్రాంగ ప్రతినిధి ఒకరు తెలిపారు. సిలోన్ పాకిస్థాన్‌లు గోవాపట్ల ఒకే తీరుగా వ్యవహరిస్తున్నాయని అనడానికి వీలు లేదని తదితర విధానాలలో భేదం ఉన్నదని తమకు అభిప్రాయపడినారు.

సిలోన్‌లో కూడా గోవాలో పోర్చుగీస్ ప్రభుత్వం కొనసాగడానికి వ్యతిరేక యేకలదు. అక్కడ పోర్చుగీసు ప్రభుత్వాన్ని సమర్థించే వారెవరూలేరు.

సిలోన్ పార్లమెంటు ప్రతినిధులు నాయకుడు బండారి నాయకే ప్రస్తుతం ఇతను వార్సాలో ఉన్నారు. సిలోన్ ప్రధాని ఒక పేర్కిగామ్‌ను పంపుతూ గోవాను సిలోన్ నుండి వాలంటీర్ల పంపమని కోరాడు.

(యు-పి-ఐ)

ఎక్కువ కాలం పాటు ఆహార పదార్థాల నిల్వ

శాస్త్ర పద్ధతులను అమెరికా ప్రభుత్వం వెల్లడించింది

వాషింగ్టన్, ఆగస్టు 26 — పరమాణుశక్తి రేడియేషన్ సాయంతో ఆహారపదార్థాలను నిల్వచెయ్యడం గురించిన శాస్త్రీయ విషయాల వివరాలను అమెరికా వాణిజ్య శాఖాధికారులు విడుదలచేసి వ్యాపారస్థులకు లభ్యం చేశారు.

ఈపద్ధతి, ఆహారపదార్థాలను నిల్వ చెయ్యగల పద్ధతులను పూర్తిగామార్చి వేయగలదని నిన్న వెలువడిన వాణిజ్య కార్యాలయ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రభుత్వం బహిరంగ పరచినవివరాలునువర్తాలు. మొదటి పత్రంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, మాంసపదార్థాలు, నిలువనిన్లు, ఎన్‌జైములు మొద

స్కెచ్:-

తీరని కోర్కెలు

రచన:- సి. శేషగిరిరావు

కస్తూరిబా పాఠశాల దూద్ బవులీ హైదరాబాద్.

జీతాలరోజు దగ్గరకొచ్చినకొద్దీ, ప్రతి ప్రాణిలో క్రొత్తదనం చిగురిస్తూ వుంటుంది. కొత్తకొత్త కోర్కెలు మనసుల్లో కూనిరాగాలు తీస్తూవుంటాయి. కతాన్నిమరచి ముందుకు ఆలోచించవలసిన అవసరం మావుళికి, ఆసమయంలోనే కలుగుతుంది.

ఇవ్వాళే పనివాళ్ళ మొఖాలన్నీ సంతోషంతో వుత్సాహంతో తొణికి సలాడుతూ వున్నాయి. ఆసంతోష ఉత్సాహాల్లో పనిఅలసట ఎవరికీ తెలియటంలేదు. వాళ్ళమొఖాలు, పంలోని వుత్సాహం చూస్తూంటే, దేశంలో ఎక్కడా, ఆకలి, దుఃఖం అశాంతిగాని, లేదేమోఅని అనుమానం కలుగుతుంది.

రామయ్య నుత్తితో పనిచేస్తూ, తనలోతనే నవ్వుకుంటున్నాడు. 'కట కట' అంటూ రామయ్య చేతిలోని సుత్తికూడా, యివ్వాళ వుషార్‌లో తనపని చేస్తూవుంది. ఈరోజు, అంటే జీతాలరోజుమాత్రం,ఒక్కరామయ్యకే కాదు,ఉద్యోగంచేసే ప్రతివీడికి అలసట, బాధాకనపడదు. రామయ్య తనలోతనే నవ్వుకోవటంచూచి, ప్రక్కనే పనిచేస్తూవున్న సత్తయ్య వ్రుండలేక ఒకదెంపదెబ్బ ప్రహరించాడు, అయినా రామయ్య మొఖం మీది చిరునవ్వు ఆగలేదు. ఈరోజు మాత్రం ఎవ్వరేమన్నా రామయ్య తుక్కిన తేనులాగ పూరుకుంటాడు. ఇవ్వాళ ఆప్రక్క స్నేహితుడిన్న పిల్లవాడిలాగ అతని భుజంమీద ఎక్కి కూర్చున్నా, రామయ్య ఏమీఅనడు. ఆమొఖంమీది చిరునవ్వుకూడాఆగదు కానీ యిదేరెండుతోజులు ముందుజరిపితేనా

ముప్పైరోజులదాకా రామయ్యతన శక్తినంతా ఫ్యాక్టరీకి ధారపోశాడు. ఇవ్వాళఆశక్తి అనలుస్వరూపంమారి, హుషాయిల రూపంలో అతనిచేతిలోకి వచ్చిపడుతూవుంది. ఒకజీతం కాదు, రెండు జీతాలు ఒకేసారి ముప్పైరూపాయలు!

రోజూ పచ్చడిమెతుకులు, కారపు మెతుకులుతిని నాలుగు బండబారిపోయింది. రేపుపచ్చడికి బదులు కూర అన్నంతినాలి. రేపుబీడీకిబదులు సిగరెట్ తాగాలి. రెండుసంవత్సరాలనుంచి చూడాలనుకుంటున్న సినిమా రేపు తప్పకుండా చూడాలి,'

ఫ్యాక్టరీకూతతో రామయ్య తన వుహాప్రపంచంనుంచి బయటపడ్డాడు. పనివాండ్లందరూ ఎక్కడి పనులక్కడ వదిలి, నంతోమంతో మనసగా చేతులు కట్టుకొని మేనేజరుముందు నిలబడ్డారు. అందరికీ దొరికినయి. అందరితోపాటు మన రామయ్యకుకూడా దొరికింది ఆ జీతం!

రూపాయలు చేతబట్టుకొని రామయ్య యింటిముఖం పట్టాడు. దారిలో వుహాప్రపంచం! చేతిలో రూపాయలుచూచి ఘనంగా ఆహ్వానించింది. మంచిహోటల్, సిగరెట్, సినిమా ఇంటిదగ్గర పావుకారు సుబ్బారావును చూడగానే, ఆ ఊహా ప్రపంచం తన ఆహ్వానానికి స్వస్తిచెప్పింది మనసులో తిట్టుకుంటూ, ముఖంమీదనేని చిరునవ్వుతేవటానికి ప్రయత్నిస్తూ "ఇవ్వాళ కొద్దిగా ఆలస్యంఅయింది మీ బాకీ ఎంతట?" అడగలేక అడిగాడు రామయ్య. పావుకారు భాతాపుస్తకం చూస్తూ 'ఇరవైరూపాయల, తూడణాల న్నర' తనప్రశ్నకు ఈజవాబు విన గానే, రామయ్యకండ్లుమిటకరించాడు. ముఖం తెల్లబడిపోయింది "ఇప్పటికి యీ ఇరువైరూపాయలుపట్టుకెళ్ళండి. మిగిలినవి మళ్ళీనెలలో' నీళ్ళునములుతూ అన్నాడు 'వీల్లేదు. ప్రతినెలా యిలానే అంటావు. ఈ నెల్లో నూ అమ్మాయి పెండ్లికూడావుంది, బోలెడన్ని ఖర్చులున్నయి. ఇప్పుడుపూర్తిగా ఖాతాతీర్చెయి. కావలిస్తే మళ్ళీనెలలో చూద్దాం 'అన్నాడు కోపంతో, లాలిస్తున్నట్లు పావుకారు సుబ్బారావు.

రామయ్య ఆలోచించటం మొదలు పెట్టాడు "నెలలోజీతం పావుకారు దగ్గర అప్పుతీరాలి ఇప్పుడుపూర్తిగా చెల్లించకపోతే రేపు అప్పుయిస్తాడనే నమ్మకం లేదు! ఈభయంతోరామయ్య నోటితడితో కొత్తకాయితాలని,అంటే రూపాయికాయితాల్ని లెక్కపెడుతూ పావుకారుచేతిలో పెట్టాడు. నెలలో జీతంతాకా తనశక్తినంతా ధారపోసి సంపాదించిన ఆరూపాయలు తనచేతిలోనుంచి,పావుకారు చేతిలోకిపోవటం చూచి, రామయ్యకు ప్రాణంపోయినంత పనయింది. చిల్లరయిచ్చి, పావుకారు తనువేసిన ఎత్తు, పనిచేసినందుకు వప్పుతూ దారిపట్టాడు-

పావుకారు "అలావెళ్ళాడోలేదో రామయ్య యింటియజమాని అద్దెకోసం కేకలు కట్టుకువాలాడు. తెల్లవారగానే, చుక్కిలు మూయుమయినట్లు వీళ్ళదగ్గర డబ్బుఅలా మాయమవుతుందని ఆఅనుభవం గలముహామ్మద్‌ఖాన్‌కి తెలుసు పోయినసలుకూడాయివ్వలేదు ఈ నెలకూడా యివ్వకపోతే, ఈపాత గుడిసె ఎక్కడకాలి చెయ్యమంటాడో అన్నభయంతో వస్తూవున్న కోపంతో క్రిందపెడిమ కొరకుతూ, మాట్లాడకుండా, రెండునెలలఅద్దె నాలుగు రూపాయలు అతనికి యిచ్చేశాడు.

ఇంకలో పక్కగుడిసె సత్తయ్య వచ్చి, చేబదులు యివ్వవలసిన రూపాయిఅడిగాడు. ఆరూపాయి ఎందుకు తీసుకున్నదీ రామయ్యకు ఆసమయంలోజ్ఞాపకంరాలేదు.ఆలోచిస్తే,ఆరోజు వ్యయించటం తాజీతంవుల్లో దొంగతనంగా, తనుసత్తయ్య తాగటాని కనికెళ్ళినప్పుడు తీసుకున్నట్లు! అతని బుద్ధిజవాబిచ్చింది. మళ్ళీయిస్తానంటే కష్టార్జితంలోనుంచి ప్రభుత్వానికి ఈ ధనాన్ని సమకూరుస్తున్నారు అనునాన్ని సద్వినియోగంచేసేబాధ్యత ప్రభుత్వోద్యోగులదే. అప్పుడప్పుడు స్వార్థదృష్టి అపరిమితంగా ప్రలోభపెట్టవచ్చు. అయితే ప్రభుత్వఉద్యోగులు ఇట్టి ప్రలోభాలకు జడీతులై పతాక్యాలను నిర్వహించవలసి ఉన్నది.

విదేశ వ్యవహారాలలో భారతదేశం నిర్వహిస్తున్న పాత్ర అందరిమన్ననలను పొందింది అలాగే స్వదేశములో భారతప్రభుత్వవిధానం కూడ అందరిమన్ననలనుపొందేదిగాఉండాలి. ఫాహియాను భారతదేశాన్ని సందర్శించిన సందర్భములో ఆనాటి ప్రభుత్వోద్యోగుల కర్తవ్యతాదృష్టను ఎంతో మెచ్చుకొన్నాడు. అలాగే నేటిప్రభుత్వోద్యోగులు కూడా ప్రజా శ్రేయస్సాధనయే లక్ష్యంగాతమకర్తవ్యాన్ని నిర్వహించవలసిఉంది.

"భారతదేశం తనపూర్వ యశస్సును పూర్తిగా సముపార్జించుకొని ప్రపంచ దేశాలలో తన సముచిత స్థానాన్ని సాధించుకోవడమే కాకుండా, శాంతి సౌభాగ్యాలకు, సర్వ సౌఖ్యాలకు నిలయమై వర్ధిల్లునట్లు మనమంతా నిరంతరకృషి సాగిద్దాం".

తెలుసుకోండి!

1. ఈసంవత్సరం ఏప్రిల్, మే నెలలలో ఇండియాలో 1,769 సూదుల పెట్టెలు, 58 ప్రయాణీకుల రైలుపెట్టెలు, 28 రైలుఇంజన్లు ఉత్పత్తిచేయబడినాయి.

2. తేయాకు ఎగుమతులవలన 1952 లో 80.9 కోట్ల రూ, 1953 లో 103 కోట్ల రూ, 1954 లో 131 కోట్ల 18 లక్షల రూ. ఆదాయం వచ్చింది

3. దేశానికి స్వాతంత్ర్యం లభించిన నాటినుంచి సైకిళ్ళపరిశ్రమలో అభివృద్ధిచెందింది. దేశంలో 1947 లో 48 827 సైకిళ్లు ఉత్పత్తికాగా 1954లో 3,50,000 సైకిళ్లు ఉత్పత్తిఅయ్యాయి.

4. 1954—55 వ సంవత్సరాంతం వరకు దేశంలో జపాను పరిపాను విధానాన్ని ప్రచారం చేయడానికి భారత ప్రభుత్వం మొత్తం 2,30,141 రూ. వెచ్చించింది.

5. ఇండియాలో ప్రస్తుతంరిజిస్టరు అయిన ఆయుర్వేద వైద్యుల సంఖ్య 89,118.

6. 1955 జూన్ వరకూ జమ్ములోని కేంద్రప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం ద్వారా మొత్తం 7785 యెకరాల భూమి సాగుకు తేబడింది.

7. మేనెల్లోనుంచి ఉద్యోగులు కూడా పాల్గొనే అవకాశం కల్పించగలందులకైహెంమాస్తాన్ నౌకానిర్మాణ యంత్రాగారంలో కిందటి ఆర్థికసంవత్సరంలో ఒకవింతపథకం ప్రారంభించబడింది. దీనిప్రకారం ఉద్యోగులు ఉపయోగకరమైన సూచనలుచేస్తే, అట్టి సూచనలు చేసినవారికి కొంతడబ్బు బహుమతిగా ఇవ్వబడుతుంది.

8 ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద రాష్ట్రాల వారీగా క్రీడ్యవృత్తి పుస్తక భాండాగారాలను నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖవారు ఒకపథకం తయారుచేశారు. ఈపథకాన్ని అమలుజరిపే రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది.

9. ఖాదీ, గ్రామపరిశ్రమల అభివృద్ధి కార్యకలాపాల నిర్వహణకు కావలసిన నిబ్బందిని తర్ఫీదు చేసే నిమిత్తం, అఖిలభారత ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డువారు అనేకశిక్షణాలయాలను నెలకొల్పడానికి నిశ్చయించారు.

10. కోక్ బొగ్గు వినియోగం ద్వారా యామోనియా, అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు అనేకెందురకాల ఎరువులనుకొత్తగా తయారుచేసి, సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి ఒకపథకం ప్రారంభించబడింది.

11. ప్రవీణుల సంఘం సిఫార్సుపై, దేశానికి కావలసిన అన్నిరకాల పెనిసిలిన్‌ను పూనాపద్ద తాము నెలకొల్పిన పెనిసిలిన్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేయడానికి భారతప్రభుత్వం నిశ్చయించింది.

12. హిందూస్థాను నౌకా నిర్మాణ యంత్రాగారం 1953-54 లో కంటే 1954-55 లో నూటికి సుమారు 90 వంతులు అధిక వ్యాపారం నిర్వహించింది. 1953-54 లో ఈవ్యాపారం విలువ 1 కోటి 16 లక్షలు కాగా, 1954-55 లో అది సుమారు 2 కోట్ల 10 లక్షలకు పెరిగింది.

13. గడచిన 3 ఏళ్ళలో రిజిస్టరు అయిన భారతీయ వ్యాపార నౌకాబలం వెరసి 40 వేల టన్నులు వృద్ధి అయింది.

14. 1954వ సంవత్సరం చివరి పాదంలో దేశంలో 6 కోట్ల 88 లక్షల బ్లేడ్లు ఉత్పత్తికాగా, 1955 వ సంవత్సరం ప్రథమ పాదంలో 6 కోట్ల 9 లక్షల బ్లేడ్లు ఉత్పత్తిఅయాయి.

15. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారు దేశంలోని 1950 స్వచ్ఛంద సంస్థలకు ఇంతవరకు మొత్తం 71 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

16. 1950 జూలైనుంచి వనమహోత్సవ కార్యక్రమ సందర్భంగా, భూసైన్యశాఖ నిబ్బంది ఇంతవరకు మొత్తం 8,20,868 మొక్కలు నాటారు.

17. మాతా శిశుసంక్షేమ కేంద్రాలను నెలకొల్పే కార్యక్రమంక్రింద, వివిధ రాష్ట్రప్రభుత్వాలు వెనుకబడిన ప్రాంతాలలో ఇంతవరకు మొత్తం అట్టిసంక్షేమకేంద్రాలను నూటముప్పై అయిదింటిని నెలకొల్పాయి.

ప్రజాస్వామ్యం ప్రభుత్వోద్యోగులు

శ్రీ గోవింద వల్లభ పంత్

ప్రజాపాలనా నిర్వహణసమస్య మానవత్వ ప్రధానమయినది. దీనిని సానుభూతితో పరిశీలించినప్పుడే సత్ఫలితాలు ఈసామ్యం కాగలవు" అని ఆలిండియా రేడియో న్యూఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ దేశీయవ్యవహారాల మంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్ అన్నారు". పరిపాలనా నిర్వాహకుల ప్రధానకర్తవ్యం ప్రజలకు సేవ చేయడమే. నిజానికి ఈకృషి ఎంతఉదాత్తమయినదో అంత మనోజ్ఞమైనది కూడాను. దేశంలో దారిద్ర్యం, వ్యాసులూ, అజ్ఞానం, రుగ్మతలు—వీటన్నింటిని మూలమూలేందుకై ప్రతి వ్యక్తి సాయశక్తులా కృషి చేయాలి" అని ఆయన పేర్కొన్నారు. ఆయనఇంకా ఇలా అన్నారు.

"పూర్వం బ్రిటిషువారు మనలను పరిపాలించేటప్పుడు ఉద్యోగులకుఒకే ఒక లక్ష్యం వుండేది. బ్రిటిషువారి పరపతిని సంరక్షిస్తూ దేశంలోబ్రిటిషు వారి ఆధిపత్యాన్ని సుదృఢంచేయడం.

"అయితే ఆరోజులు గతించాయి. భారతప్రజలు స్వరాజ్యాన్ని సాధించుకున్నారు. భారత భాగ్య విధాతలు భారతీయులే తమ జీవితాలను అత్యుత్తమముగా రూపొందించుకొనే బాధ్యత వారిదే.

"మనది స్వతంత్రదేశం, మన ఇష్టము ఇప్పుడు స్వేచ్ఛాజీవులం, స్వాతంత్ర్య ఫలాలు సామాన్యజనులకు కూడా చేరవలసిఉంది. దేశంలో శాంతి భద్రతలను కాపాడడం, అందరికీన్యాయాన్ని సమకూర్చడం రక్షణకల్పించటమే గాక, దేశంలో దారిద్ర్యాన్ని రూపుమాపవలసి ఉంది. ప్రజల ఆర్థికాభివృద్ధి కొరకై మనము తీవ్రంగా కృషి చేయవలసిఉంది.

అభివృద్ధి కార్యక్రమాలు

దేశంలో స్వతంత్రమయిన పునర్నిర్మాణకృషిజరుగుతోంది. ప్రథమ పంచవర్ష ప్రణాళికక్రింద అభివృద్ధి కార్యక్రమాలు పూర్తవుతున్నాయి. ద్వితీయ ప్రణాళిక ప్రారంభంకానున్నది. ఈ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు బాగా తెలివిగలవారూ, నిజాయితీ పరులూ, సమర్థులూ, విధినిర్వహణలో విశేషమయిన ఆసక్తిగలవారూ అయిన ఉద్యోగులు ఎంతో ఆవశ్యకం.

ప్రభుత్వోద్యోగుల నూతన బాధ్యతలు

ప్రభుత్వోద్యోగుల నూతనబాధ్యతలు ఎంతో సమగ్రమయినవి. ఆర్థిక సామాజికరంగాలలో నూతన పథకాలను రూపొందించి, వాటిని అమలుజరుపవలసిన బాధ్యతవారిదే. స్వాతంత్ర్య సిద్ధిఫలితంగా ప్రజలకూ, ప్రభుత్వోద్యోగులకూ పరస్పర పన్నిహిత సంబంధాలు యేర్పడినాయి. అభివృద్ధి కార్యకలాపాల నిర్వహణలో ప్రభుత్వోద్యోగులు ప్రదర్శించే శక్తి, నైపుణ్యాలపైనే ప్రజాశ్రేయస్సు చాలా వరకు ఆధారపడిఉంది.

ప్రభుత్వ యంత్రాంగ నిర్వహణలో కూడా అనేకసమస్యలున్నాయి. ఉద్యోగులను చేర్చుకోవడం, వారికి తర్ఫీదుఇవ్వడం, వివిధశాఖల కృషిని సమన్వయపరచడం, ఎంత మాత్రము జాప్యంలేకుండా సకాలంలో సత్వర నిర్ణయాలు తీసుకోవడం, సహచరులతోనూ, క్రింది ఉద్యోగులతోనూ ఉత్తమ సంబంధాలు నెలకొల్పుకొని సాధ్యమయినంత ఎక్కువగా పని జరిపించడం, తప్పుచేసినవారికి శిక్షవిధిస్తూ అర్హులైనవారిని తగురీతిని బహుకరించడం—ఈ బాధ్యతలన్నింటినీ ఎంతో బాధ్యతతోనూ, నైపుణ్యంతోనూనిర్వర్తించాలి.

మరొక ముఖ్యమయిన బాధ్యతను కూడా ప్రభుత్వోద్యోగులు ఎంతో సమర్థతతో నిర్వహించాలి. అదేప్రజాధనాన్ని సద్వినియోగం చేయడం శ్రేయోరాజ్య లక్ష్యాన్ని సాధించడానికి దేశంలో విశేషంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపవలసి ఉన్నది అందుకైపెద్ద పెద్దమొత్తాలను కూడా వెచ్చించాలి. ఇలా వెచ్చించిన ధనానికి పూర్తిఫలితం కలుగుతోందో లేదో ప్రభుత్వోద్యోగులు శ్రద్ధ వహించవలసిఉన్నది. ప్రజలు తమ కష్టార్జితంలోనుంచి ప్రభుత్వానికి ఈ ధనాన్ని సమకూరుస్తున్నారు అనునాన్ని సద్వినియోగంచేసేబాధ్యత ప్రభుత్వోద్యోగులదే. అప్పుడప్పుడు స్వార్థదృష్టి అపరిమితంగా ప్రలోభపెట్టవచ్చు. అయితే ప్రభుత్వఉద్యోగులు ఇట్టి ప్రలోభాలకు జడీతులై పతాక్యాలను నిర్వహించవలసి ఉన్నది.

విదేశ వ్యవహారాలలో భారతదేశం నిర్వహిస్తున్న పాత్ర అందరిమన్ననలను పొందింది అలాగే స్వదేశములో భారతప్రభుత్వవిధానం కూడ అందరిమన్ననలనుపొందేదిగాఉండాలి. ఫాహియాను భారతదేశాన్ని సందర్శించిన సందర్భములో ఆనాటి ప్రభుత్వోద్యోగుల కర్తవ్యతాదృష్టను ఎంతో మెచ్చుకొన్నాడు. అలాగే నేటిప్రభుత్వోద్యోగులు కూడా ప్రజా శ్రేయస్సాధనయే లక్ష్యంగాతమకర్తవ్యాన్ని నిర్వహించవలసిఉంది.

"భారతదేశం తనపూర్వ యశస్సును పూర్తిగా సముపార్జించుకొని ప్రపంచ దేశాలలో తన సముచిత స్థానాన్ని సాధించుకోవడమే కాకుండా, శాంతి సౌభాగ్యాలకు, సర్వ సౌఖ్యాలకు నిలయమై వర్ధిల్లునట్లు మనమంతా నిరంతరకృషి సాగిద్దాం".

అమెరికాలో భారతీయ కళావస్తువులకు గిరాకి

ఇండియాకు సాంకేతిక సహాయం చేయుటకై రూపొందించబడిన ఒక విశిష్ట కార్యక్రమం గత ఎనిమిదిసంవత్సరాలనుండి అమెరికాలో అమలుజరుపబడుతున్నది. ఈకార్యక్రమం 4,500 ప్రయివేటు సంఘాలద్వారా వృద్ధి అయింది. ఇవన్నీ అమెరికాలో భారతీయ కళావస్తువులు అమ్మకంకావడానికి సహాయపడుతున్నవి.

ఈకార్యక్రమం అమలుజరుగడానికి ముఖ్యకారణమైన సంఘంపేరు "వైజింగ్ ఇండియాగిల్డ్సు, ఇన్‌కార్పొరేటెడ్." ఇది స్వంతలాభం ఆశించని సంఘం న్యూయార్కు నగరంలోవుంది ఈసంఘం అనేకరకాల భారతీయ కళావస్తువులను తెప్పించి చర్చిసంఘాలకు, ప్రయివేటు పాఠశాలకు, పాఠశాలలకు ప్రయివేటుపాఠశాలకు పంపించి అమ్మిస్తుంది. ఈవిధంగా అమెరికా అంతటా భారతీయ కళావస్తువులను అమ్ముతున్న సంఘాలు పాఠశాలు వున్నాయి.

గిల్డ్సుఆఫీసు చాలాచిన్నది. దానిలో కొలదిమంది ప్రతినెలా కొన్నివందల ప్యాకెట్టులను పంపిస్తూవుంటారు. ప్రతి ప్యాకెట్టుతోపాటు 150 రకాలకు పైగావున్నవస్తువుల ఖరీదులుగల జాబితాఒకటి పంపబడుతూవుంటుంది. ఆయాసంఘాలవారు, పాఠశాలవారు ఆ వస్తువులనుఅమ్మి, నూటికి 25 వంతుల ఖరీదును తమకమిషనుగా అట్టే పెట్టుకొని, మిగతా 75 వంతులను గిల్డుకు పంపివేస్తారు. అమ్మకంకాని వస్తువులు తిరిగి పంపివేయబడుతాయి.

సాధారణంగా తిరిగి పంపివేయబడే వస్తువులు బహుస్వల్పంగా వుంటాయని గిల్డ్సు కార్యదర్శిని మిసెస్ ఎఫ్.హ్యాబట్టు చెపుతుంది. తరచుగా ఈవస్తువులు బజారుకువెళ్ళకుండానే అమ్ముడుపోతూవుంటాయి.

గిల్డ్సు నిర్వాహకులు ఈవస్తువులలో అధిక భాగాన్ని ఢిల్లీలోని ఇండియన్ కో ఆపరేటివ్ యూనియన్‌నుంచి తెప్పించుతారు. ఇండియాలోని పలు ప్రాంతాలలో తయారయే కళావస్తువులను మార్కెట్టు చేయించడానికి కృషి చేస్తుంది.

ఇండియన్ కో ఆపరేటివ్ యూనియన్ ద్వారా గిల్డ్సు సంస్థవారు ఖరీస్సానుంచి వస్త్రాలను, కాలిపాగ్ నుంచి అద్దకపు రుమాళ్ళను, ఘరూఖాబాద్‌నుంచి అద్దకపు పిల్లురుమాళ్ళను నాగర్‌కోయిల్‌నుంచి కాసులను, త్రివేంద్రంనుంచి శుభసందేశాలు లిఖించబడిన తాటియాకు కార్డులను, ఆగ్రానుంచి పాలరాతిబొమ్మలను, కొన్ని ఇతర ప్రాంతాలనుంచి కొమ్మువస్తువులను, దంతపువస్తువులను, ఇత్తడివస్తువులను తోలువస్తువులను తెప్పించుతుంటుంది.

ఈవస్తువులు ఇన్నిరకాలుగావున్నప్పటికీ వీటిగిరాకీ అంతకంతకు ఎక్కువవుచుండడం వలన తగినన్ని వస్తువులను నిల్వచేసివుంచడమనేది ఎల్లప్పుడు ఒకసమస్యగా వుంటుంది.

గిల్డ్సుసంస్థ సొంతలాభంకోసం పని చేస్తున్నదికాదు గనుక, అమ్మకాలలో లాభంవచ్చినప్పటికీ, దానిని ఇండియాకుటీర పరిశ్రమల అభివృద్ధికి వినియోగిస్తుంటారు. ఇండియాలోని విద్యాశాఖాధికారులతోను, కుటీరపారిశ్రామిక శాఖాధికారులతోను గిల్డ్సుసంస్థ డైరెక్టర్లు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతూ, వారితో సంపర్కం కలిగివుంటారు. ఆవిధంగా, సాధ్యమైన సందర్భాలలో వారు సాయపడుతూవుంటారు.

గతకాలంలో ఈసంస్థకు అదనపు ఆదాయంఅంటూ ఏమీ ఎక్కువగా వుండేదికాదు. అందువల్ల గిల్డ్సుసంస్థవారు వస్తువుల అమ్మకానికయేఖర్చును, ఆసంస్థవ్యవస్థాపకురాలైన గర్‌ట్రూడ్ వైజింగ్ ఇచ్చివెళ్ళిన ధర్మాదాయాన్నుంచి భరిస్తూవుండేవారు అయితే ఇటీవలి కాలంలో కళావస్తువుల అమ్మకం శీఘ్రగతిని పెరిగింది అందువల్ల మంచి లాభాలు వస్తాయని వైజింగ్ సంస్థవారు ఆశిస్తున్నారు. ఇండియాలోని గ్రామాలలో చేతిపనులలో తరిఫీదు నివ్వడానికిగాను ఈలాభం అప్పుడే కేటాయించబడింది.

ఈసంవత్సరపు పద్దుల వివరాలు వైజింగ్ గిల్డ్సుసంస్థ కార్యనిర్వాహక కార్యదర్శిని హ్యాబట్టుకు అందినవి. వాటినిబట్టి ఆదాయం ఏపాటిరానున్నదో తెల్లడిఅవుతున్నదీ. ఈసంస్థమొట్టమొదట స్థాపించబడినప్పుడు 2,000 డాలర్లపద్దు తేలిందని ఆమె తెలియజేసింది గతసంవత్సరంలో ఈమొత్తం 7,000 డాలర్లకు పెరిగింది ఈసంవత్సరంలో ఈమొత్తం కనీసం 10,000 డాలర్లకు పెరుగుతుందని ఆమె భావిస్తున్నది.

వైజింగ్‌గిల్డ్సుసంస్థ పూర్వం ఒకచిన్నప్రయివేటు సంస్థగా వుండేది పాతికసంవత్సరాలక్రిందట ఈసంస్థను కీర్తిశేషురాలైన గెర్‌ట్రూడ్ వైజింగ్ స్థాపించింది తేనులు తయారుచేయడంలోను, డిజైనులు తయారుచేయడంలోను ఈమె అమెరికాలో చాలా ప్రఖ్యాతి గాంచింది.

ఈమె ఇండియాకు వచ్చినప్పుడు ఇక్కడి శాస్త్రీయమైన డిజైనుల పొందికను చూచి ఎంతో మెచ్చుకొని, భారతీయచేతనలకు ఆదాయాన్ని చేకూర్చిపెట్టేవిధంగా ఈ డిజైనులను తేనులు తయారుచేయడానికి ఎలా వినియోగించవచ్చునో వారికిబోధించడానికి నిశ్చయించుకుంది కళావస్తువుల అమ్మకంద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికిగాను ఆమె చేపట్టినకృషి త్వరలోనే శాఖోపశాఖలుగా విస్తరించింది తోలువస్తువులతయారు, ఇత్తడివస్తువుల తయారు ఎంబ్రాయిడరీ, ఇంకా అనేకవస్తువులను చేతితోతయారుచేయడం ప్రారంభమయింది వైజింగ్‌గిల్డ్సుసంస్థ నిర్విరామంగా పనిచేయడానికిగాను, మిస్ వైజింగ్ ఒక దర్శనిధిని ఏర్పాటుచేసిపోయింది.

తమకృషివల్ల సాంకేతిక సహకారం వృద్ధిఅవుతున్నదనీ, తన్మూలంగా భారతీయ కళాకారులకు, అమెరికన్ కొనుగోలుదారులకు ప్రయోజనం కలుగుతున్నదనీ ఈ గిల్డ్సు అధికారులు తలపోస్తున్నారు. భారతీయ కళావస్తువులను అమెరికాలో విక్రయించడంవలన అమెరికన్‌లు భారతీయ సంస్కృతిని గ్రహించడానికితోడ్పడడమవుతుందని వారి భావం.

ఢిల్లీసమీపానవున్న జనాపూర్‌లో ఈ గిల్డ్సుసంస్థవారు ఒకశిక్షణ కార్యక్రమాన్ని ఆచరిస్తున్నారు. ఈకృషిలో వారు స్థానిక మిషనరీల సహకారాన్ని పొందుతున్నారు. ఈకేంద్రంలో వారికి ఆరోగ్యవిధులు బాలసంరక్షణ పద్ధతులు, చేతిపనులు నేర్పబడుతున్నాయి.

గిల్డ్సుసంస్థవారి కార్యక్రమం ఫలితాలు ఎంత ఆమోఘమైనవో క్లుప్తంగాచెప్పడానికి జనాపూర్ కేంద్రం వారు ప్రకటించిన తాలూకా వేదికలో పేర్కొనబడిన ఈక్రింది వాక్యాలు చాలును

"భారతీయ మహిళలు ఆర్థికంగా అభ్యుదయం పొందడానికి మీరుఅనేక విధాల సాయపడుతున్నారు. ఉపయుక్తమయిన, లాభదాయకమయిన పలువిధ వృత్తులను వారు నేర్చుకొంటూవుండడమే కాక, తమభర్తలను, పిల్లలను చక్కజేసుకొనడంగురించి కూడా నేర్చుకొంటున్నారు.

రష్యాలో పెద్దమార్పు

రచన:- పోడూరి జగన్నాధరావు

అగ్రరాజ్యాలలో అగ్రరాజ్యమైన రష్యాదేశములో ప్రజాస్వామ్య పరిపాలన జరుగుతున్నప్పటికి ఇంతవరకు ఏకపక్ష నియంతృత్వమే రాజ్యమేలుతోంది. కాని నేటి కమ్యూనిస్టు సిద్ధాంతంలో ఇది ప్రజాస్వామ్యమనే చెబుతారు. 36 సంవత్సరములనుండి ఒకేనాయకుడు నాయకులు రాజ్యమేలుతూ ఆచరిస్తున్నారు. ప్రజలకు ఇతర ప్రపంచముతోసంబంధము లేకుండా చేసినారు. ఇతరదేశీయులను మతీయులను వారి దేశమునకు రానిచ్చేవారుకారు. ఒకవేళ రానిచ్చినచో రిజిస్టర్‌టూర్ నిర్ణయితప్రయాణమును ఏర్పాటుచేసేవారు. వీరి రాజకీయమునకు ఉక్కుతెరఒకటి అడ్డుఉన్నది. వీరిసిద్ధాంతాలుమంచివైనప్పటికి ప్రపంచరాజ్యాలు ఆఉక్కుతెరను చూచి భయపడుతూ ఉండెడివి. ఏకపక్ష నియంతృత్వములో అధికార వ్యామోహముచేత ప్రతిదేశములోను ఏదోఒకవిధముగా రక్తపాతము సంభవిస్తూ వుంటుంది. రష్యాలో లెనిన్ మరణానంతరం ఆరేడు సమ్మిళితమైన ట్రాట్‌స్కీ ప్రధానమంత్రిపదవికి అర్హులైఉండెను. కాని అతడు చిత్రపటం కావింపబడెను. స్టాలిన్ ఆపదవిని చేపట్టెను. స్టాలిన్ మరణానంతరం అపదవిని మాలెంకోవ్ చేపట్టెను. మాలెంకోవ్ మంత్రివర్గములోఉన్న అతిముఖ్యమైన మంత్రి బెరియా ఉరితీయబడెను. మాలెంకోవ్ చాతుర్యప్రధానత్వమువదలి ఇవతలికి వచ్చివేసెను. తేను ఆపదవి బెల్గానిన్ స్వీకరించి ఒక చక్కనిమార్పును తీసుకొని వస్తున్నాడు. ఇది బహుశా మాలెంకోవ్ బెల్గానిన్‌ల రాజీలేరమేమో మనకు తెలియదు. స్టాలిన్ లెనిన్ సిద్ధాంతాలలో చెప్పుకోతగ్గ మార్పేమీ లేకపోయినను సిద్ధాంతాల ననుసరించేవారిలో పెద్దమార్పులు కనబడుతూఉంటుంది

ఈఅధ్య రష్యాదేశీయులు ఇతరదేశములకు యదేచ్ఛగా పోవచ్చునట. ప్రపంచ వైజ్ఞానికకళా క్రీడాసంస్థలను దేశదేశములనుండి వారిదేశమునకు ఆహ్వానిస్తున్నారు. వారిదేశమునుండి ఇతరదేశములకు కళాకారులను క్రీడాసంస్థలను, రాజకీయ నేతలనుపరిశీలనార్థం పంపుతున్నారు. ఎంతోమంది రష్యాయువకులను అచ్చటినుండి ప్రపంచవైజ్ఞానిక విషయాలను తెలుసుకొనుటకు పంపుతున్నారు. ఇతరదేశాలవద్ద వారెన్నో నేర్చుకుంటున్నారు. తమవద్దయున్న విశిష్టమైన విశేషములను ఇతరదేశములకు లేనోళ్ళ చాటుతున్నారు.

ఈమధ్య ట్రస్టీ కమ్యూనిస్టుపార్టీ ట్రస్టీ ఇటలీలో భాగంకావాలని పోరాడుతూవచ్చింది. కాని దానిని యుగోస్లేవియాకు వ్యతిరేకంగా ఇంతకాలముంటూ వచ్చిన కమ్యూనిస్టు మాస్కో అధిష్టానవర్గం అలపరుస్తూ వచ్చింది. కోమిన్‌ఫారమ్ సూత్రాల దృష్ట్యా అంతర్జాతీయంగా అయా దేశాలకమ్యూనిస్టుపార్టీలు సోవియెట్ విధానానికి సుముఖంగా జాతీయవ్యతిరేకవిధానాలను సహితము అనుసరిస్తూవచ్చాయి. ఈనాడు కోమిన్‌ఫారమ్ రద్దుచేయడానికి రష్యా అగ్రనాయకులు మన నెహ్రూజీకి హామీ లివ్వడంతో ఆయాదేశాల కమ్యూనిస్టుపార్టీలు అనుసరిస్తూవచ్చిన విధానాలలో ఎన్నోమార్పులు వచ్చాయి. రష్యాలో ఎంతమార్పువస్తే మిగిలిన దేశాలలో కమ్యూనిస్టుపార్టీలలో ఈ బ్రహ్మాండమైనమార్పులువస్తున్నాయో మనము తెలుసుకోవచ్చును. ఈమధ్య మార్షల్ కృశ్చేవ్ నాయకత్వాన ప్రధాని బల్గానిన్‌తోసహా యుగోస్లావియా పర్యటనకు బయలుదేరేసరికి ట్రస్టీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు మార్షల్ కృశ్చేవ్ విధానాన్నివిమర్శిస్తూ బహిరంగంగా పత్రికలలో ప్రచురించటం జరిగింది. పేరు రష్యాలో ప్రజాస్వామ్య సూత్రాలను తూ. చ. తప్పకుండా నెరవేర్చుటకు ఇరువురెవరు తెరచారేమో అనిపిస్తుంది. రెండు జర్మనీలు ఏకంకావాలనిఫ్రాన్స్ పట్టుపట్టినప్పటికి రెండ

కాశ్మీర కవయిత్రి

లలేశ్వరి

శ్రీ గూడూరి సీతారాం

కాశ్మీర్ సాహితి చరిత్రలో లీలేశ్వరీ స్థానం రాజస్థాన్‌లోని మీరాబాయికి సరిపోతుంది మీరాబాయి కృష్ణుని ప్రేమలోబడి మధుర, బృందావన మంతా వెదకింది. అట్లాగే లీలేశ్వరీ శంకరున్ని ప్రేమించి కాశ్మీర్‌నువిడిచి తీర్థస్థానాలలో-అడవుల్లోబడి వెదకడానికి తిరిగింది మీరాబాయి భక్తి పరిపూరితమైన గీతాలను భారతీయులు మరవకుండా చదువుతున్నారు. అట్లాగే లీలేశ్వరీ గీతాలుకూడాను. లీలే తన గీతాలల్లో శివలీలను, శివభక్తిని చిన్నచిన్న వాక్యాలలో నులభంగా అర్థమయ్యేటట్లు రచించింది.

లీలేశ్వరీజీవితాధ్యాయానికిముందు కాశ్మీర్ సాహిత్యం గురించి ఉల్లేఖించ దమత్యవసరం

కాశ్మీరయొక్క భాషను 'కాశ్మీరి' అంటారు. కాని వాస్తవంగా అది సంస్కృత భాషయే! కాశ్మీర్‌ను హైందవు లాక్రమించకముందు ఆరు, ఏడు వందల సంవత్సరాలకుపూర్వం కవులందరూ తమ రచనా వ్యాసంగమును సంస్కృతంలోనే కావించినారు. కాశ్మీర్ విద్వాంసుల, మునిపుంగవుల, ఋషులయొక్క గ్రంథాలను యావత్ భారతదేశం చదువుచుండేది కయ్యట్, వాక్భట్, బిమలా, పతంజలి, అభినంద, మండన్, సారంగ్, బిల్హణ, కల్హణ, మమ్మటాది కవులు రచయితలు కాశ్మీర్‌వాసులే! వీరి రచనలన్నీ సంస్కృతభాషలోనే వెలువడినవి . కాని హైందవులు రాజ్యం చేయుచున్నప్పుడు భాషలో మార్పులు సంభవించినవి. ఫారసీ మరియు అరబ్బీ భాషల సంయోగం వలన ఒక నూతన భాష ఉత్పత్తి అయింది. వర్తమానకాలంలోకూడా అక్కడక్కడా మాట్లాడుతుంటే సంస్కృత పదాలు కొల్లలుగా కనిపిస్తాయి. కొన్నికొన్ని వాక్యాలైతే సంస్కృత భాషాచాయల్లోనే ఉంటాయి. ఉదాహరణకు "కుత గచ్ఛా" (ఎక్కడికి వెళ్ళితివి) అంటారు. అట్లాగేసంస్కృతంలో "కుత్రగచ్ఛసి" అంటారు. "కుత్రకు"బదులు"కుత"గా"గచ్ఛ, సి"కి బదులుగా "గచ్ఛా"గా మారిపోయినవి ఈ విధంగా కాశ్మీర్ సాహితి నవంతి వాస్తవిక భాషనుండి మారుతూ మారుతూ వచ్చింది.

హైందవులు రాజ్యమును స్థాపిస్తూనే "ఫారసీ"ని రాజభాషగా చేశారు ప్రజలు దీనినిగూడా నేర్చుకొని నిత్యవ్యవహారంలో కూడా మాట్లాడేవారు. క్రిందట శతాబ్దంలో భాష మళ్ళీ మార్పుచెందింది. గులాబి సింహ రాజ్యాన్నాక్రమించాడు. ఇంగ్లీషు, డోగరీ భాషలు కలిసికొన్నవి. ఇంగ్లీషువారి చలువ వల్లఆంగ్లం కూడా ప్రచారంలో కొచ్చింది. ఈ విధంగా నేడు కాశ్మీర్ భాషా ప్రాంగణంలో అరబీ, ఫారసీ, సంస్కృతం, హిందీ, పంజాబీ, డోగరీ మరియు ఆంగ్ల భాషలున్నవి యిన్ని భాషల మిశ్రణంచేత కాశ్మీర్‌భాష అపభ్రంశ భాషగా రూపొందింది.

లీలేశ్వరీ రచనలుకూడాఈమిశ్రమ భాషల్లోనే లీనమైయున్నవి.

జీవిత విశేషాలు

కాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌నుండి రెండుమూడుమైళ్ళదూరంలో, అనంతనగర్ మార్గంలో పాండ్రెంటన్ గ్రామంలోని కాశ్మీర్ పండిత గృహిణి లీలేశ్వరి నేడు రేపు ఈస్థలంలో కాశ్మీరులుగాని, హిందువులు కాని నివసించడంలేదు. కేవలం ముస్లిం లు మాత్రమే ఉన్నారు. ఇందువలన లీలేశ్వరీ ఇంటి వివరాలేమి తెల్యకుండా పోయినవి. ఆమె జననమరణాలగూర్చి యిదమిత్థమని ఏమి చెప్పడానికి వీల్లేదు యింతవరకు మాత్రం చెప్పొచ్చు. క్రీ.శ. 1330 నుండి 1360 మధ్యకాలంలో జీవించి ఉండి.

లీలేశ్వరీకి నిర్దయుడు-కఠినుడైన భర్తదొరికాడు. ఆమెకు ఎన్నడూ కడుపునిండ భోజనం పెట్టేవాడుకాడు. భర్త లీలేశ్వరీ పల్లెంలో నన్నకల్లు నుంచి, దానిమీదినుండి ఉడికీ-ఉడుకని బియ్యంను పెట్టేవాడు. దీనివల్ల తెలిసేదేమిటంటే పల్లెంనిండా అన్నం పెట్టియున్నట్లుండేది కాని అందులో ఏ కొంచం మాత్రమే ఉండేది. ఒకనాడు లీలే నీళ్ళకొరకు చెరువుకు వెళ్ళింది. యిరుగుపొరుగు వాళ్ళు కూడా అక్కడికే నీళ్ళకొరకు వెళ్ళారు. ఆనాడు లలీ ఇంట్లో ఏదో పండుగ ఉంది ప్రక్కవాళ్ళపిలగారు "ఏం లలీ! మీ యింట్లో ఏదో హడావుడిగా ఉంది, ఏవో గొప్పగొప్ప వంటలుకూడా తయారు చేశారటగా!" లలీ ఒక వేడి నిట్టూర్పు విడిచి ఇలా అంది.

హండి, మాంలో కినహ కర్
లలీ, నీలు వర్ చలున్‌జాహ!

(గృహంలో లేడి మరియు మేక-గొర్రెను కోసినారు లలీ కొరకక్కడ సన్నకల్లున్నాయ్ నాకా ఉత్సవాలు ఏం ప్రయోజనం)

చెరువులో లలీ తల్లిగారి మాటలు విన్నది. ఆనాడే లలీ తింటూండంగా వెళ్ళింది నిజమే! లలీ పల్లెంలో నన్నకల్లుమీదబియ్యంపోసియున్నవి ఈవిధంగా లలీ రహస్యంతెలిసిపోయింది. కాని లలీకష్టాలు దూరమయ్యేదినాలు ఇంకా వెనక్కి వెనక్కి పోతున్నాయి లలీకి కడుపునిండా అన్నం దొరకకపోవడమటుంచి ఆమె తల్లే ఆమెకు విరోధమైపోయింది. ఇక లలీ ఆమె జీవించడమే కష్టతరంగా కనిపించింది ఇందువలన ఆమె ఒకనాడు సంసార భారాన్ని-కష్టాలను సహించలేక యింటి నుండి వెళ్ళిపోయింది పాంపూర్‌లో ఒక బ్రాహ్మణునిచేత ఉపదేశం పుచ్చుకొంది. హృదయం శాంతించడానికి, జీవిత సార్థకత కొరకు అడవులన్నీ గాలించింది. కొన్నాళ్ళు అడవుల్లో తిరగడంతోనే గడిచిపోయినవి. మళ్ళీ లలీ ఊరూరు, పట్టణం పట్టణం పరిభ్రమించడం మొదలు పెట్టింది. ఆమె తన కవితాశక్తితో జనులకు ఉపదేశాలిస్తూ బ్రహ్మజ్ఞానంను, ఈశ్వరభక్తిని ప్రబోధిస్తూ కాలం గడిపింది.

లీలేశ్వరి 50సంవత్సరాలుజీవించి దేహంను చాలించిందనీ ప్రజలు వాడుకొంటారు. ఇది ఎంతవరకు నిజమో చెప్పశాలం! శ్రీనగర్‌నుండి 25,27 మైళ్ళదూరంలోఉన్న విజయ బహడా అనుగ్రామంలో లీలేశ్వరి చనిపోయిందని కూడా అంటారు.

కవితా కాంతి

లీలేశ్వరీ కవిత్వం మీరాబాయి, కబీర్ కవుల ఛాయల్లో నడచింది. ఆ సమయంలో ఆమె తన రచనలను ఒక పుస్తకంగా కూర్చకపోవడంవలన ఆమె రచనలు దొరకకుండా పోయినవి. కాని ఆంగ్లేయులు కాశ్మీర్‌కొచ్చి కాశ్మీర్ సాహిత్యావలోకనం చేశారు. సర్ గ్రియర్‌సన్ మరియు రిచర్డు టెంపుల్ గారలు కాశ్మీర్ సాహిత్యం గురించి విపులంగా విపులీకరించారు. లలీ కవిత్వంను కొంతమాత్రం అనువాదంచేసి ప్రచురించారు. ప్రస్తుతం కొంతమంది సాహిత్యాభిలాషులు, సాహిత్యారాధకులు అట్టడుగున పడిఉన్న లలీ కవిత్వాన్వేషన చేయుచున్నారు.

ప్రస్తుతం లీలేశ్వరీ రచనలను కొన్నిటినిచట పొందువరుస్తున్నాను

నియమ్ కరుయోథ్ గరభన్
చ్మతన్ కరవా ప్యాయీ!
మరన్ బొడియ మర్ వా
మురి మర్‌తవు హరియి!

(నీవుమాతృగర్భంలో ప్రాణంనింపుకున్నావ? నీకెప్పుడు జ్ఞాపకానికొస్తుంది? నీవు చనిపోవక ముందే చావడముత్తమం. కారణమేమంటే, మనుష్యుడు చనిపోయిన, అతని బదులు గౌరవం, మానమర్యాదలు యినుమడించుతాయి.)

జిల్ హాం ..మాలి తానుయ
నుపకాన్ పకాన్
సిరియా తానుయను,
వులగాన్ నమేన!
చంద్రమ లునయ ను
మరాన్ తుజ్యవాన్,
మనుష్య లునుయ ను
న్యన్దా కరాన్!

"నదులు ప్రవహించి అలసిపోవ,
సూర్యుడు నుమేరు పర్వతాన్ని
దాటుతూ సేరనించడు!
చంద్రుడు కుంగుతూ-
ఉదయిస్తూ సోలిపోడు
మానవు డితరుల దూషిస్తూ-
చెడ్డపనులువేస్తూ అలసిపోడు."

కన మారితయ కనూ మారన్,
మారి కున తయ మారన్‌కన్!
యూస్ హరహర ఘరహ ఘరహ కరి,
అదు నుయ మరితయ మారన్‌తన్!!

"ఎవరు చస్తారు?
ఎవరు చచ్చిపోగలరు?
చస్తా రెవరూ?
ఎవరినీ చంపేది?
హరిరామస్మరణ విస్మరించి
గేహములో బంధించబడ్డవారే చస్తారు!
చస్తారు కూడా!
సంసారపు మాయజాలంలోచిక్కుకొని
బ్రతుకుతూ బ్రతుకుతూ చస్తారు
వారి జీవితాలు నిష్ఫలమౌతాయ్"

కహే ఛియ నయంద్రి హతి ఉథయీ,
కెంచన ఆథయన్ నియంద్ర
పేయీ!
కేంహ ఛియ అన కరిథతి అపవతి,
కేంహ ఛియ ఘరహ బజథ్‌తి
అక్రయీ!!

"కొందరు పడుకొని జాగ్రదవస్థలో కొందరు మేల్కొంటూనే నమస్తిలో ఉంటారు.
కొందరు స్నానంచేసినా శుభ్రంగా ఉండరు.
కొందరు యింట్లో బయటి పనులు చేసినా వెరుగానే ఉంటారు."

శూన్యన్ తహ ఖన్ అథహ కున్ రహే,
కున్ హెకి రటిథ వావ!
యుస్‌పాంచ్ యింద్రియ చటియచలి,
నుయరటి గట రవ!!

"శూన్యమును, సూర్యుని వేడిని
ఎవరు పట్టుకొంటారు?
వాయువు నెవరు చేతులో
పట్టుకొంటారు?
పంచేంద్రియాల స్వాధీనంలో
నుంచుకున్నవారే సూర్యున్ని,
చీకట్లను పట్టుకొంటారు.

అర్థం
జ్ఞాన సంపన్నుడౌతాడు."

ప్రచాన్ అమహ తహ గచ్ఛాన్ గచ్ఛ,
పకుకా గచ్ఛేదియన్ క్యోంహెహారాథ్!
యోరహ అథహ తూర్ గచ్ఛన్ గచ్ఛ,
కెంహ నతహ కెంహ నతహ క్యా!!

"మన మీ ప్రపంచానికి అనాదినుండి అనంతకాలం నుండి వచ్చాం మళ్ళీఅనంతంలోకి అనంతమైపోతాం దినరాత్రులునడుస్తూనేనిలుచుంటాం అయితే ఈప్రపంచంలోఏమీలేకుంటే? ఏమీలేకున్నా ఏదో ఉంది."

(హిందీ వ్యాసమాధారంగా)

గ్రామోద్ధరణ

జానపదుల స్వయంకృషి

అభివృద్ధి, మార్పు అవసరమని మనగ్రామీణులచేత హృదయపూర్వకంగా గుర్తింపజేయ గలినప్పుడే, జనపదాల అభివృద్ధి కార్యక్రమాన్ని సుస్థిరమైన ప్రాతిపదికపై కొనసాగించి నట్లవుతుంది. ఈ వ్యాసం కర్నూలు కడపకాల్వ ప్రాంతంలోని కొన్నిగ్రామాలలో ప్రారంభమైన నవజీవనస్వరూపాన్ని చిత్రిస్తున్నది.

ఏ గ్రామం స్వరూపానైనా తల్చుకుంటేఒక్కరోజులోగుర్తుపట్టలేకుండా మార్చివేయవచ్చు. అట్టిప్రయత్నాలు పూర్వంకొన్ని జరిగాయి కాని మళ్ళీఒకఏడాదిలో ఒక్కొక్కప్పుడు కొద్దినెల్లలోనే, ఎక్కడున్నావే గొంగళీ అంటే కథినతోటే ఉన్నవన్నట్లు, ఆ గ్రామం యథా పూర్వస్వరూపానికి వచ్చేస్తుంది. అభివృద్ధికి అనుసరించదగిన పద్ధతిఏమంటే, తమపరిసరాలను మార్చుకోవడం ఎలాగో ప్రజలకు బోధించడం, తమంతట తాము గ్రామాభివృద్ధికై కృషి చేసేట్టు ప్రోత్సహించి, వారికి ఆకృషిలో తోడ్పడడం, ప్రజలు తమజీవితాన్ని బాగుచేసుకోవడం అవసరమని హృదయపూర్వకంగా గుర్తించి, తమ ఇళ్లు తమబాత్రులు తమహితశాలలు తమసహకార సంఘాలను తామేనిర్మించుకోవడానికి పూనుకొన్నారు, మన గ్రామాలు నిజంగా అభ్యుదయమార్గానవైత్రయాత్ర ప్రారంభించినట్లవుతుంది.

సమాజసేవాకార్యక్రమాలద్వారా నేమి, జాతీయసేవా కార్యక్రమాల ద్వారానేమి ఇండియాలో ఈనాడు దశదిశలా వేలాదిగ్రామాలలో తలెత్తిన మహోదయం ప్రారంభమైనది. కర్నూలు, కడప కాల్వ ప్రాంతంలోని కొన్నిగ్రామాలలో ఇటీవలజరిగినకొన్ని ఉదంతాలను ఇందుకు నిదర్శనాలుగా పేర్కొనవచ్చును.

హరిజనుల స్వయంకృషి

కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న నందికొట్కూరు తాలూకాలోని వాసాల అనేగ్రామంలో నెయ్యిమంది జనాభాఉన్నారు. ఇందులో సుమారు 100 మంది హరిజనులు. అగ్రవర్ణాల వారు వారుకూలికి ఒకబావి వద్దపడిగాతులు పడిత్రాగుతున్నా సాంప్రదాయం నీళ్లు తెచ్చుకోవడానికి వీలుపడేపద్ధతి వర్ణనాతీతం! అయేకాలహరణం అపరిమేయం. ఇదికొన్ని శతాబ్దాలుగావాలా జరుగుతోంది. హరిజన శ్రేయోభివృద్ధి కాంక్షవారు కొన్నేళ్ళక్రిందట వీరికోసం ఒకనుయ్యిత్రవ్వాలని ప్రయత్నించారు కాని 40 అడుగుల లోతుకుకూడా జలపడలేదు. దీనితో ఆప్రయత్నం విఫలమైంది.

ఒకరోజు సాయంత్రం మరియమ్మ నీళ్లు తోడుకోడానికివెళ్ళి నూతికి అల్లంతదూరంలో, బిందె పోర్లించుకొని కాముకు హత్తించింది, ఇంతలోదీర్ఘాలోచనలో నిమగ్నురాలైపోయింది. తన 60 ఏళ్ళ జీవితంలో తానుమొత్తం రేండేళ్ళ కాలమైనా ఈ నూతిదగ్గరపడిగాపులు పడుతూ కాలంగడిపి ఉంటుంది! జీవితంలో ఇంతకాలం ఈ విధంగా వృథాఅయిందే, పోనీబొద్ది రోజుల పాటు శ్రమదానం చేసికమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమంకింద ఒకబావి తవ్వితే? అన్నఆలోచన ఆమె మనస్సులో స్ఫురించింది. అనుకొన్నదే తడవుగా వాడలోని ఆడవారిని ఇందుకు కూడగట్టింది, మగవారినికూడా కలపుకు పట్టింది. ఆతర్వాత ప్రాజెక్టు ఆఫీసరు గ్రామాన్ని చూడవచ్చినప్పుడు ఆవృద్ధ స్త్రీతన ప్రతిపాదనను ఆతనికి నివేదించింది. తక్షణమే ఉత్తర్వులుజారీ అయాయి, 30 రోజుల్లో ఆరాతి నేలలో 30 అడుగులలోతు బావి ఒకటి తయారైంది, అదృష్టవశాత్తు జలకూడా పడింది. ప్రాజెక్టుఆఫీసరు మరుసటిసారి ఆగ్రామాన్ని సందర్శించినప్పుడు బావివద్ద లెక్కలేనన్నినల్లు ముఖాలు జానపదగేయాలలో ఆయనకు స్వాగతం పలికాయి. కమ్యూనిటీ ప్రాజెక్టులు పల్లెల్లాలంటూ ఆవృద్ధ స్త్రీ అభినందనం చేసింది.

రిజర్వాయరు నిర్మాణం

ప్రాజెక్టు ఆఫీసరు కార్యాలయస్థానమైన నంద్యాలకు 15 మైళ్ళలోతోడ్డు ప్రక్కన కటగొట్లు అనేగ్రామంఉంది. ఇక్కడ నివసించే జనసంఖ్య 1400. ఇక్కడ ఒక్కమంచినీళ్ళ నుయ్యికూడా లేదు: సుమారు 6 నెలల పాటు కాలవలో నీళ్లుఉంటాయి. ఆ 6 నెలలూ కాలవకుపోయి నీళ్లు తెచ్చుకుంటారు; మిగతానాళ్లు గుంటలలోనూ పడిక్కుల్లోనూఉండే మురికినీరే శరణ్యం. ఇక్కడ నూతులు తవ్వడమూ? సాధ్యంకాదు, ఇదివర దాకా అనగా పరిపాలనలో ప్రభుత్వ సహాయం మృగ్యం. ఇట్టిపరిస్థితిలో ఇక్కడిప్రజలకు ప్రభుత్వంఅంటే నిర్లక్ష్యం నిరసనవిర్పడి ఉండటంలోఆశ్చర్యం లేదు.

ఇలాఉండగా పిల్లాజెల్లాలేని ఒక గ్రామస్థుడు, యావత్తు గ్రామాన్నీతన స్వంత కుటుంబంగా భావించే ఒక అరవై ఏళ్ళవృద్ధు గ్రామీణులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని నిశ్చయించుకున్నాడు. ఆయన స్వయంగా కష్టపడి ఆగ్రామంలో 10 ఎకరాల భూమి స్వాధీనం సంపాదించాడు. ఆ పదేకరాలలో సగం అమ్మివేసి ఒక జలాశయం నిర్మించాలని తీర్మానించుకున్నాడు. ఆయనకు తాపీపనుకూడా చేతనవును. తోడ్డుప్రక్కన గ్రామానికి కొద్దిదూరంలో కొంతమంది తోడికులం వారితోకలిసి చెరువు తవ్వడం ప్రారంభించాడు, గ్రామీణులంతా ఉదాసీనంగా ఈప్రయత్నంఎంతా చూస్తూ నుంచున్నారు. కాని 'అవృద్ధుయొక్క సంకల్ప బలానికిలోనై చివరికి వారు కూడా తవ్వకంపనికి నడుంబిగించారు. వందలకొద్ది బళ్ళమీద ఇప్పుడు దూరాన నుంచి రాయితోలుకు వస్తున్నారు. 10 వేల రూపాయలు ఖర్చుపెట్టి గ్రామీణులుస్వయంకృషిసహాయంతో ఈపథకానికి అంకురార్పణ చేసిన ఆ వయోవృద్ధు పడ్డితెచ్చన్న స్వగ్రామానికి ఇప్పుడు ఆరాధ్య దేవత అయినాడు.

ఎరగవుఅన్నె అనే 700 జనాభా నివసించే మరొక గ్రామం ఆళ్ళగడ్డ తాలూకా కార్యాలయానికి 2మైళ్ళలో ఉంది. ఒకప్రాజెక్టు ఆఫీసరు ఈగ్రామానికి వచ్చినప్పుడు గ్రామీణులు ఆయనకు ఊరంతా చూపించారు, ఆ సందర్భంలో ఒకవృద్ధ స్త్రీ ఆయన దగ్గరకు వచ్చి తాను పాలు అమ్ముతానని, ఎవరూ కొనేవారు కనబడటం లేదనీ విన్నవించింది. చుట్టుప్రక్కల నాళ్ళంతా నవ్వి ఇటువంటి చిన్న విషయాలు ఇంతపెద్దదొరలతో చెప్పకూడదని మందలించగా ఆయనఎవరైతే ఏమి? తనఈబిడ్డకు తీర్చే ఉపాయం చెప్పండని ఆమె పట్టుపట్టింది. ఆ చిక్కు తమకుకూడా ఉన్నదేకాబట్టి శిక్షితవారు సాలోచనగా మౌనం వహించారు. అప్పుడు ప్రాజెక్టు ఆఫీసరు మీరంతా పాడుపడిన ఉన్నతాలయాల ముఖ్యపట్టణంలో పాలు అమ్ముకోరాదా? అని సూచించాడు. దానిమీద వాయవ్యపుతూ, రోజూ ప్రతిగ్రామం అక్కడకుపోయి పాలు అమ్ముకోవడం ఎలా సాధ్యం అని ఎదురుప్రశ్న వేశారు. కాని కొంత దూరం చర్చించిన మీదట సహకార సంఘాన్ని ఏర్పాటుచేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని నిశ్చయించారు. త్వరలోనే ఆ గ్రామంలో కొద్ది పెట్టుబడితో పాలసప్లైకోఆపరేటివ్ సొసైటీ అవతరించింది. ఇప్పుడు పూర్వపు పరిహాసాలూ నవ్వులూ సమసిపోయాయి. ఏదిక్కువచ్చినా ప్రాజెక్టు సిబ్బంది సలహా సహాయాలను అపేక్షించడం పరిపాటి అయింది. ఈ చిన్న గ్రామంలో 6 వేల రూపాయల వ్యయంతోకూడిన ఒక పాఠశాల నిర్మాణం ఇటీవల ప్రారంభమైంది. పుస్తక భాండాగారం, భజనమందిరం, వయోజన విద్యాకేంద్రం మంచినీళ్ళ బావి, క్రీడామందిరం వంటిఅనేకసౌకర్యాలను సమష్టి కృషితో నిర్మించుకొని సహకారోద్యమానికి వరవడిపెట్టామని ఈ గ్రామీణులు ఇప్పుడు సగర్వంగా చెప్పుకుంటున్నారు. ఈ ఊరివారు ఇప్పుడు పండగరోజులు శ్రమదానం చేస్తూ గడుపుతారు.

ఎరుకల జాతిప్రజలు నివసించే చూపేపల్లిలో 30 మంది సభ్యులతో ఒక సహకార సంఘం ఏర్పాటుచేయబడింది. కమ్యూనిటీ ప్రాజెక్టు నిధి నుంచి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం మంజూరుచేయబడింది. ఆరణ్య ప్రాంతంలో కొంత స్థలం వీరికిలాలు కివ్వబడింది. ప్రభుత్వం తమకు ఇంత సహాయం చేసినందుకు ఈ గ్రామంలోని యువకులు ఎంతోకృతజ్ఞులై ఉన్నారు.

ఇటీవల పొదుపూరికి ఒకవెళ్ళి సందర్భంలో ఈఊరివారు వెళ్ళినప్పుడు అక్కడివారు మద్యంఇవ్వగా, దానిని నిరాకరించడమే కాకుండా ఆఊరివారి చేతకూడా మీమద్యం మానిపించారు. కొత్తగా పెళ్ళియిన వధూవరులకు ఆ విధంగా అదాలతుగా డబ్బు బహుమానంగా ఇప్పించారు. ఆ దంపతులు ఆ పెట్టుబడితో తాముకూడా సహకార సంఘంలో సభ్యులుగా చేరితమ సహజీవనాన్ని సంతోషంగా ప్రారంభించడానికి వీలైంది. ఇటీవల డెప్యూటీ డెవలప్‌మెంటు కమీషనరు ఈసహకార, సంఘాన్ని సందర్శించినప్పుడు, ఈఎరుకల జాతియువకులు తమజాతి అభివృద్ధికే మద్యనిషేధాన్ని తప్పనిసరిగా అమలుజరుపుతున్నట్లు తెలుసుకొని ఎంతోసంతోషించారు.

ఇటీవల పొదుపూరికి ఒకవెళ్ళి సందర్భంలో ఈఊరివారు వెళ్ళినప్పుడు అక్కడివారు మద్యంఇవ్వగా, దానిని నిరాకరించడమే కాకుండా ఆఊరివారి చేతకూడా మీమద్యం మానిపించారు. కొత్తగా పెళ్ళియిన వధూవరులకు ఆ విధంగా అదాలతుగా డబ్బు బహుమానంగా ఇప్పించారు. ఆ దంపతులు ఆ పెట్టుబడితో తాముకూడా సహకార సంఘంలో సభ్యులుగా చేరితమ సహజీవనాన్ని సంతోషంగా ప్రారంభించడానికి వీలైంది. ఇటీవల డెప్యూటీ డెవలప్‌మెంటు కమీషనరు ఈసహకార, సంఘాన్ని సందర్శించినప్పుడు, ఈఎరుకల జాతియువకులు తమజాతి అభివృద్ధికే మద్యనిషేధాన్ని తప్పనిసరిగా అమలుజరుపుతున్నట్లు తెలుసుకొని ఎంతోసంతోషించారు.

వారఫలాలు

శ్రీమదాచార్య
రఘునాథ చక్రవర్తి
28 8-1955 ఆదివారముతుంచి
3 9-55 శనివారమువరకు

గ్రహగతి- వృషభము లో కేతువు- కర్కాటకములో గురుడు- సింహములో రవి,కుజ,శుక్రులు- కన్యలో బుధుడు- తులలోశని- వృశ్చికములో రాహువు- ధనుర్మకర,కుంభ, మీనములలోచంద్రుడును సంచరించెదరు.

మేషం:-

అశ్విని, భరణి, కృత్తిక 1 పా.

ఈవారం వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైనకాలం సంపద్యోగం ఆరోగ్యం అవిచ్ఛిన్నంగా ఉంటవి కాని కలహం నుంచిభేదము, స్థానచలనంవల్ల దుఃఖం సంప్రాప్తంకాగలదు. 1,2 తేదీలుమంచివి. మధ్య మనస్సుకు ఆధైర్యము 29 బంధువర్గము రాజజన పల్లాపము ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 3 ఇష్టమిత్రగోష్ఠి జనోద్రేకదాసక్తి. పుణ్య- మనోవిభ్రాంతి 29 బంధువర్గము స్వకార్యానుకూల్య. 30 ఇష్టమిత్రగోష్ఠి కుటియైనప్రస్త్రగారణ.ఉత్తర మిత్రజనవశ కార్యానుకూలత 31 బంధువర్గనం అన్యకులజులతో పరిచయము ఇష్టమిత్రగోష్ఠి మధురపదార్థ భక్షణము.

కన్య:-

ఉత్తర 2,3,4 పా,
హస్త, చిత్త1,2పా.

ఈవారం అనారోగ్యంతో ప్రారంభము ధనలాభంతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమయిన కాలము లాభము సౌఖ్యము ఎడతెగకుండా ఉంటవి. కాని నిరర్థకంగా పరిస్థితి సంతాపము, కలహం, హానిఎడతెగ నివ్యయము ఉంటవి. 1 2,3 తేదీలు మంచివి. హస్త- అకస్మాత్తుగా రాజసన్మానము 31 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము. చిత్త- యత్నించిన కార్యసాధనము 31 బంధువర్గనం నిర్లేఖక శ్రుత్వము ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము.

తుల:-

చిత్త3,4పా, స్వాతి,విశాఖ1 2, 3పా.

ఈవారం లాభంతో ప్రారంభమై ధనప్రాప్తితో అంతమవుతుంది. కలహసూచనలున్నా జయప్రదమైనకాలము కాని ధనవ్యయం ఆపద మోపుఅవుతవిహానిలక్షణములున్నా సంతోషం అవిచ్ఛిన్నముగా ఉంటుంది కాని ఆరోగ్యమొకవంక అనారోగ్యమొకవంక దంపత్యకలహ 28,29 తేదీలుమంచివి. స్వాతి- స్వాధికారాభివృద్ధి 31 బంధువర్గనం పుణ్యకార్యాశ్రవణము 1 ఇష్టమిత్రగోష్ఠి శ్రీనివాద. విశాఖ పాపకార్యప్రయత్నము 28 ఇష్టమిత్రగోష్ఠి కార్యవైకల్యము 1 బంధువర్గనము. శుభవార్తాప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి శిరఃపీడ.

వృశ్చికం:-

విశాఖ 4 వ పాదము,
అనూరాధ, జ్యేష్ఠ

ఈవారం వ్యయంతో ప్రారంభమయి నష్టంతో అంతమవుతుంది. సంతానక్లేశము ఒకవంకశోక మొకవంక కార్యజయమొకవంక ధనలాభమొకవంక సంతోషమొకవంక అకస్మాత్తుగా ఇట్టి భయాందోళనలు ఉంటవి. 30,31 తేదీలుమంచివి. అనూరాధ- అకస్మాత్తుగా ధనవ్యయము 28 బంధువర్గనం కార్యాటుంకం ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము 1 బంధువర్గనం యత్నిభృత్య కార్యసాఫల్యము 2 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసం. జ్యేష్ఠ- తలచిన కార్యవిఘ్నములు 28 బంధువర్గనం తొందరపాటు 29 ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము శిరఃజ్వరపీడ 2 బంధువర్గనం వక్రజనస్నేహము.

ధనుస్సు:-

మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పా.

ఈవారం సుఖంతో ప్రారంభమై అనారోగ్యంతో అంతమవుతుంది. శత్రువులు నశించిపోతారు. సుఖము, సౌభాగ్యము అవిచ్ఛిన్నముగా ఉంటవి. లాభము ఎడతెగకుండా ఉంటుంది: దానితోబాటు వ్యయము దరిద్రదశ అశక్తిను కూడా ఇవ్వడం దియుంటుంది. మూల- కుటుంబపీడ 29 బంధువర్గనం సుఖభోజనము ఇష్టమిత్రగోష్ఠి పాహాన కార్యాచరణము 8 ఇష్టమిత్రగోష్ఠి శోభివిలాసము పూర్వాషాఢ- ధనవిషయమై ప్రయత్నము 29 బంధువర్గనం సత్పురుష సహవాసము 30 ఇష్టమిత్ర గోష్ఠి కార్యభోగము. ఉత్తరాషాఢ-గొప్పవారితో స్నేహము 30 బంధువర్గనం కృషివిషయమై ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి మనోత్సాహము.

ప్రాథమిక విద్య

(లేక, అడుగులేని ముంతలు

(విమర్శకుడు)

ఉన్నత విద్యావిషయంలో ప్రయివేటు సంస్థలు పట్టించుకోనవలెనని మనముఖ్యమంత్రి గావించిన హితోక్తి నిస్సంశయంగా అనుసరణీయమే "ప్రయివేటు సెక్టర్" అనుంటే రోజులలో ఇదిసాధ్యమాఅని కొందరు ప్రశ్నిస్తున్నారు పరిశ్రమలో 'ప్రయివేటు సెక్టర్' మృగ్యమయినా, చాలకాలంవరకు విద్యలో సేవాపరాయణులైనవారి ప్రయివేటు సెక్టర్ వృద్ధిపొందగల అవకాశములున్నయని ఆ ప్రశ్నకు సమాధాన లభిస్తున్నది.

ఆసంగతి ఎట్లున్నా, మనఉన్నత విద్యలోని దౌన్నత్యం ఎంతతీవ్ర సందేహం ప్రజ్ఞులను పట్టిపీడిస్తున్నది సాధారణమైన పదములకు అక్షరక్రమం, అన్వయం తెలియని ఉన్నత విద్యార్థులు తలబిడనగాయి కాగా, పిజ్జలు గొందరు ఉపాధ్యాయ వృత్తిని విరమించి, మనశ్శాంతిని పొందవలెనని యోచన చేస్తున్నారు.

ఇట్టి దుస్థితికి హేతువు? మన పిల్లలు ఆడుతు తీనిముంతలు కావడమే. ఏపల్లెటూరికైనా వెళ్ళిచూడండి బడి పంతుళ్లు ఈగలుతోలుకుంటూకూర్చుంటారు. నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరిగేతావున పంతుళ్ళపని బడికివచ్చిన పిల్లలకు చదువుచెప్పడం. కాని నిర్బంధం నీటుగలియగా, పిల్లల హాజరీ లేకపోగా, పంతుళ్ళు వీలైనప్పుడు బడిలోవుంటారు, లేని నాడు పట్నవాసం పనులకై లేక నగరంలోని బిన్నాత్మాలం వెళ్ళివస్తూవుంటారు. వారి జీతాలు వారికి వస్తూవుంటవి. ఇందులో పంతుళ్ళకష్టమేమీ లేదు.

అనువల్ల, అనదరపనిగనక ఎవ్వరి పనీగాదనే సిద్ధాంతం అక్షరాలా సుస్థిరంగావుండ వుండవలసిందే, ఉన్నయాంతరం ఆలోచన గావలసిన.

ప్రాథమిక, సెకండరీ దశలవరకు ఉత్సాహంగలవారు పూనుకొని ఎయిడెడ్ స్కూళ్లు నడిపితే మంచిదేమో వనిపిస్తున్నది. సోషలిజం వచ్చినా, ఎయిడెడ్ స్కూళ్ళను చక్కగా నడిపే వారికి స్థానం వుండగలదు- పరమదేశ చదువరకగల విద్యాలయాలు మనకు లభ్యం కాగలిగితే!

మేము చిన్నతనాన రాఘవయ్య బళ్ళో చదువుకున్నాం మరికొందరు మాతోటివారు సుబ్బరామయ్యబడిలో చదువుకున్నారు. ఈ విద్యాలయములు స్పర్ధ గణనీయంగా వుండెను. స్పర్ధయు వర్ధితే విద్యాభివృద్ధిలే వుండెను.

ఆతర్వాత చాల స్కూల్ బోర్డులు మునిసిపాలిటీలు మనుల దేవిన బిఆయినా రాఘవయ్యబడికీ, సుబ్బరామయ్యబడికీ వుండిన ప్రతిష్ఠ తగ్గలేదు. ఆంధ్రదేశాన ఇప్పటికీ ఎయిడెడ్ స్కూళ్లున్నవి తెలంగాణంలో, తదితర ప్రాంతాలలోనూ ఎయిడెడ్ స్కూళ్ళను ప్రోత్సహించడం మంచిదిగాదా? ఈ స్కూళ్ళలో పంతుళ్ళ జీతాలు సరిగా ముడుతున్నవో లేవో గమనాని వుంచడం చాలఅవసరం.

(3 వ పేజి తరువాయి.

రష్యాలో పెద్దమార్పు

పెట్టుకుండుట ఎవరి స్వంతవిషయాలలోను కలుగజేసుకోవడం వాగ్దత్తమిచ్చుట ఒకరికొకరు అనిజాభావసంబం

నూనెగింజల వ్యాపారులు

గుబ్బా బుచ్చయ్య గారి వెంకటేశం కమీషన్ ఏజంట్ (కల్దారు రేట్లు)

హైదరాబాద్ 27-8-1955

120 పౌండ్లు వల్లా ఒక్కంటికి

నువ్వు	170-0-0 220-0-0
పొనుగ్గు	29-0-0 32-0-0
కొడ్డుబియ్యం	38 8-0 41-8-0
వెంబర్లు	42-8 0 45-0-0
పాంబర్లు	50 0-0 54-0-0
నూకలు	28-0-0 31-8 0
గొట్టెబియ్య	36-0-0 37 0-0
కందులు పెద్దవి	36-0 0 38-0 0
కందులు చిన్నవి	32-8-0 33-8-0
మినుములు	38 0-0 40 0-0
లంకలు	28-0-0 29-4-0
పెసలు	27-0-0 30-0 0
ఉలవలు	21-8-0 22-0-0
వెల్లం	28-0 0 32-0-0
తెల్లజొన్నలు	24-0 0 26-8 0
మిరపకాయలు	110-0 0 150-0-0
ఉల్లిగడ్డ కొత్తది	5-0-0 10-0 0
ఉల్లిగడ్డ పాతది	21-0-0 22 8 0
చింతపండు	28-0-0 33 0-0
కరుపులు	28-8-0 30-0-0
తెల్లనువ్వులు	75-0-0 68-0-0
ఇలాతిలకులు చిన్నది (నం. 18)	39-0-0
బోధనకర్రి (నం. 18)	89-0-0
పెద్దకంది పప్పు	47 0 0 48-0-0
చిన్న కందిపప్పు	44-0-0 46-0-0
శనగపప్పు	40-0-0 41-0-0
పెసరపప్పు	47-0-0
మినుపపప్పు	58-0-0 60-0-0
లంకపిండి	37-0 0
ఉప్పపలుకు	40-0-0 40-8-0
16 శేర్ల మణుము	
ధనియాలు	10-8-0 11-8-0
సోంపు	6-8-0 7-0-0
12 శేర్ల మణుము	
అల్లం	5-0-0
యెల్లిగడ్డ	2-8-0 4 0-0
వల్లి సూనె	10-12-0
40 శేర్ల మణుము	
నెయ్యి	100-0-0 115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించి ముగిట్టినవరకు వంపవచ్చు తెప్పిస్తాము

వెండి బంగారు ధరలు

నమస్తే రాఘవులుగారి చంద్రయ్యగారి దుకాణం సిద్ధంబరబజారు- హైద.

టెలిఫోన్ నెం. 4890

హైదరాబాద్, ఆగస్టు 27

బంగారము-	(మూన) 1తులా	94-12-0
అశోక చీప్		95-0 0
నవరత్న-		61-8 0
వెండి-	100 తులాకు	164-0-0
చిల్లర	1 తులా	1-10-6

యంత్రపు మరల పరిశ్రమకు రక్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 26

యంత్రపు మరల పరిశ్రమకు ప్రభుత్వం కల్పించిన రక్షణను మరో రెండేళ్ళపాటు అంటే 1957 డిసెంబరు 31 వరకూ పొడిగించాలన్న టారిఫ్ కమీషన్ సూచనను భారత ప్రభుత్వము ఆమోదించినట్లు కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ పత్రికా ప్రకటనచేసింది. భారతప్రభుత్వ అసాధారణ గజెటులో యీమేరకు యీ విషయాన్ని గురించిన భారతప్రభుత్వ నిర్ణయం ప్రకటించబడింది.

కొత్తగూడెం ప్రజల ఇబ్బందులు

కొత్తగూడెం, ఆగస్టు 24

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ చేముల లక్ష్మీ నారాయణ ఇట్లు వ్రాస్తున్నారు-

కొత్తగూడెం పట్టణములో 70 వేల జనాభా వుంది. ఇందులో కార్మికులు 18 వేలమంది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి బొగ్గుగనులలో పని చేయుచున్నారు. వీరికి ఆరోగ్య వసతులు, ఇండ్ల కట్టుకొనుటకు వలయు అనుమతి, నుంచులు, గ్రాము పారిశుద్ధ్యం ఇత్యాది విషయాలు సింగరేణి కాలరీస్ కంపెనీ మేనేజిమెంట్ యాజమాన్యమున జరుగుచున్నది. ఈ పట్టణములో కంపెనీవారి అధికార ప్రాంతమై యుండుటచేత పై ఆరోగ్యవసతులన్నీ కంపెనీవారే చూడవలసి యున్నది. భారతదేశములో ఉన్న 36 కోట్ల జనాభాలో ప్రజలలో యెన్నకోబడిన మున్సిపాలిటీలు, పంచాయితీబోర్డులుగలవు. కాని 70 వేల జనాభాగల మా పట్టణ ప్రజలకు యీ విషయములో ప్రజాప్రతినిధులు యెవ్వరు నియోగకము కాలేదు. ఇచ్చట పట్టరీత్యా మున్సిపాలిటీ పంచాయితీబోర్డు, హెల్తుబోర్డుగాని లేదు. యిక్కడవుండే సొంతగృహస్థులు యిండ్లు కట్టుకొనుటకు అనుమతి సింగరేణి కాలరీస్ కంపెనివారు యివ్వవలసియున్నది. వారికి యిండ్లు కట్టుకొనుటకు అనుమతికొరకు దరఖాస్తు యించి యిచ్చినచో కొన్ని రోజుల్లో తరువాత జనరలు మేనేజరుగారి ఆఫీసు చుట్టు తిరుగగా లేదు ఆ ఫీసుకు పొమ్మని చెప్పుచున్నారు. లేదు ఆఫీసరువద్దకే జనరలు మేనేజరును అడుగమనుచున్నారు. జనరలు మేనేజరు ఆఫీసరుచుట్టు కొన్ని నెలలు తిరుగగా వర్క్సునకు మేనేజరుగారి దగ్గరకు పొమ్మని అంటున్నారు. వారు వారము వారము వాయిదాలు చేస్తు టౌన్ప్లానింగ్ కమిటీ వచ్చేనెల మొదటి శాఖకు అనుచున్నదని, మీటింగులలో చర్చించి మీకు చర్చించక యిచ్చేస్తాము అంటు కొన్ని నెలలు త్రిప్పి, యీసారి మీటింగులో చర్చించకపోతే జనాభా మీటింగులో చర్చించుకొనుచు రోజో కంటి సాక్ష చెప్పుచు మాకు అధికారము లేదు, మున్సిపాల్టీ అనుచున్నదని మీరు ప్రభుత్వమువారిని విచారించుకోవని చర్చనలు మేనేజరుగారు చెప్పుచున్నారు. చర్చనలు మేనేజరుగారి స్నేహితులకు వారి అనుయాయులకు మాత్రము వెంటనే చర్చించక్కర్లు యిస్తూ యుంటారు యెవరైనా యితరులకు యెందుకిచ్చినారు? మాకుయెందుకు యివ్వలేదని చర్చనలు మేనేజరుగారిని అడుగగా, వారు యిది తమకు యిష్టమని చెప్పుచున్నారు. మీకు దిక్కున్నచోట చెప్పుకొమ్మని సొంతయిండ్లవారిని బెదిరిస్తున్నారు. వర్షాకాలములో పాతయిండ్లు కూలిపోయి, భార్యా పుత్రాదులు తడుస్తు నానాబాధలకు గురియై యెన్నిసార్లు చర్చనలు మేనేజరుగారిని అడుగగా వారు చర్చించక యివ్వక ఆలోచిస్తాములే అనుచున్నారు- స్వాధికముగా యున్న ప్రభుత్వోద్యోగుల దృష్టికి యీ విషయాలు మేము తెచ్చినపుడు సర్వాధికారాలు సింగరేణి కాలరీస్ కంపెనివారికే వున్నవని తాము వారికి వ్రాయుదుమని యింతవరకు టౌన్ప్లానింగ్ మీటింగు యెప్పుడు ఏర్పాటు చేయలేదని తాము తప్పక యీ విషయాలు అడుగుదుమని అనుటయే కాక వారు కూడ యెలాంటి సహాయాన్నివ్వలేకపోవుచున్నారు. [పతిరోజు మనవనకు అవసరమయిన నీరుకంపెని మేనేజిమెంటువారే సరఫరాచేయుచున్నారు.

ప్రజానీకానికి వలయునీరు బొగ్గుబావులనుంచి, పర్చేసీరు ముగ్రేడు వాగులనీరు మిళితమునుచేసి పంపుల ద్వారా పంపించుచున్నారు- ఒక్కొక్క సారి ఆనిర్మలో తోకపురుగులు మరియు చిన్నచిన్న బొగ్గుఅణువులువచ్చుచున్నవి. ఈవిషయాలు ప్రజా ఆరోగ్యకరభంగ మగు వాటిల్లు నని దృష్టితో జనరలు మేనేజరుగారికి యరుకపెట్టుకొనుచున్నారు. ఇలాంటి కమిటీలు కాలంతో మిళితమైన నీరు కూడ ప్రజావసరాలకు సరిపడులాగున నప్పుడు చేయబడుటలేదు. మానవులకి ముఖ్యావసరమగు నీటినప్పుడు చూచి చీఫ్ యింజనీయరుగారి దృష్టికి తీసుకరాగా వారు యీనప్పుడు కూడ జనకష్టముతో చేయుచున్నాము. కావుక కేటి అధిక వస్తువు చేయలేమని చెప్పుచున్నారు. సొంత యిండ్లు కట్టుకొనువారికి రక్షణ అనగా లైట్లు. నీటి వసతులు కడితర ఆరోగ్య వసతులు లేవు. ఇచ్చట వుండుటచే ప్రజానీకానికి ప్రమాదిచికిత్సా కేంద్రములో ఒక స్త్రీ పనివచ్చిన జరోక స్త్రీ ప్రసవించడానికి వలయు వసతులు లేవే లేవు. స్త్రీలకు చికిత్స చేయుట పని మాత్రి విషయాలలో అనేక బాధలకు గురి అగుచున్నారు. పై పదవారించిన జనాభాకు ప్రతి విషయములో సింగరేణి కాలరీసు కంపెని మేనేజిమెంటువారి వలన యేలాంటి సౌకర్యములు జరుగకపోగా యెంతో అన్యాయము జరుగుచున్నది-

ప్రస్తుతం జరుగుచున్న అసెంబ్లీ సమావేశంలో కొత్తగూడెం పట్టణ హెల్తుబోర్డువిషయము చర్చించి తీర్మానములు జరుగబోవుచున్నట్లు మరియు హెల్తుబోర్డును ఏర్పాటు చేయబోవుచున్నారనియు, ఆ హెల్తుబోర్డుచైర్మెనుగా సింగరేణి కాలరీస్ కంపెని జనరల్ మేనేజరుగారి నే నియమించెదరనియు ప్రజానీకానికి తెలిసి వారంతా నిరాశ నిస్పృహతోయున్నారు- బాదాపు 15 సంవత్సరములపై చిలుక సింగరేణి కాలరీస్ కంపెని మేనేజిమెంటువారి ఆధీనములో యీ పట్టణమును ఉంచుకొని ప్రజానీకానికి వలయు ముఖ్యావసరవసతులను కలుగచేయుట లేదు-

భారతదేశములో దాదాపు రెండువందల పైచిలుకు బొగ్గుగనులగలవు- అట్టి పట్టణములకు హెల్తుబోర్డుచైర్మెన్లుగ ప్రభుత్వమువారిరక్షణ నడుపుటకు జిల్లా కలెక్టర్గాని లేదా లేబరకమీషనర్గాని అధికారమువహించియున్నారు- కాని యీ కొత్తగూడెం పట్టణమునకు హెల్తుబోర్డు చైర్మెనుగ జనరల్ మేనేజరుగారినినియమించుట అనమంజసము-

జాతీయ సైనిక విద్యార్థి దళాలు

మండలాధికారుల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

"జాతీయసైనిక విద్యార్థిదళంగాని, సహాయసైనిక విద్యార్థిదళంగాని లేని హైస్కూల్లేగాని, కళాశాలగాని వుండకూడదనేదే మా లక్ష్యం" అని కేంద్ర ప్రభుత్వ రక్షణమంత్రి డా॥ కైలాసనాథ్ కట్జూ జాతీయసైనికవిద్యార్థిదళం మండలాధికారుల సమావేశంలో మాట్లాడుతూ చెల్లడించారు.

డా॥ కట్జూ యింకా యిలాఅన్నారు. భారత రిపబ్లిక్లో అందరికీ సమానావకాశాలుండాలని భారతరాజ్యాంగం చెబుతున్నది. అటువంటప్పుడు జాతీయసహాయసైనికవిద్యార్థిదళాలు నెలకొల్పకుండా ఏ ఒక్క కళాశాలను హైస్కూలును వదిలివేయడం న్యాయం కాదు." ఆ రెండుదళాలవారు కోసీ ప్రాంతంలోను, దిబ్రూగర్లోను వరదబాధితులకు చేసినఅపూర్వసహాయాన్ని కట్టూ ప్రశంసించారు.

నాన్ కజిటెడ్ టెక్నికల్ ఎక్జిక్యూటివ్ పదవులకు రిక్రూట్మెంట్లు

హైదరాబాద్, ఆగస్టు 26

నాన్ గజిటెడ్ సాంకేతిక పరియు పరిపాలనా నిర్వహణ పదవులకు అభ్యర్థులను భర్తీ చేయుటకుగాను, జాబితా ప్రకటించుటకు అనుసరించవలసిన పద్ధతి ప్రత్యేకంగా ఉండాలో సమాలోచించబడింది. ప్రకటనల విషయమై ఒకే పద్ధతిని ప్రదేశ్ స్టేట్ దృష్టితో అయా ప్రభుత్వశాఖల సెలెక్షన్ కమిటీ, అభ్యర్థులను ఎన్నుకొనుటకై, పదవులు భారత పరీక్షలనుగాక, హైదరాబాదు సమాచార, పౌరసంబంధాల శాఖ డైరెక్టరు ద్వారా వార్తాపత్రికలకు వారంలో నిర్ణీత దినములలో అంటే శని, బుధవారాలనాడు మాత్రమే పంపవలెనని నిర్ణయించబడింది. ప్రకటనలు నిర్ణీత దినములలో మాత్రమే ప్రకటించబడుతాయి కనుక, ఉద్యోగం కొరకు ప్రకటనలు ఎప్పుడు వస్తాయో ఉద్యోగాలు కావలసినవారు తెలుసుకోగలుగుతారు.

హైకోర్టుజడ్జిగా నియమింపబడిన ఎస్. కుమారయ్యగారి గౌరవార్థమై తెలుగు సాంస్కృతికసంఘం రతన్ మహల్ లిబర్టీటాకీస్ రోడ్డు ఆదివారం 28 ఆగస్టు సాయంత్రం 4 గంటలకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది. దీనికి జస్టిస్ పింగిళి జగన్మోహన్ రెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.

డాక్టర్ భాభాకు జోహారులు

వాషింగ్టన్, ఆగస్టు 27

పరమాణుశక్తి సందర్భంగా అమెరికా కాంగ్రెస్ జాయింట్ సంఘము అధ్యక్షుడు సెనెటర్ ల్యాటగ్ అండర్సన్, జెనీవా పరమాణుశక్తి సమావేశంవల్ల ప్రపంచమంతకూ ప్రయోజనం కలిగిందని చెప్పి అన్నారు.

పత్రికావిలేఖరుల సమావేశములో అయన ప్రసంగిస్తూ ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు.

"జెనీవాసమావేశం చాలాజయప్రదమయింది. ప్రపంచశాస్త్రవేత్తలు మొట్టమొదటి సారిగా ఒకచోటకూడి సైద్ధాంతంలో, వ్యవసాయంలో, పరిశ్రమలలో ఇదివరకే ఎక్కువ ఉపయోగకరంగా వున్న పరమాణుశక్తి ఇంకా ఉపయోగకరంగా ఉండే పద్ధతులనుగురించి చర్చించారు."

జెనీవాసమావేశం జయప్రదంకావడానికి అన్నిదేశాలు తోడ్పడ్డాయని చెబుతూ, ముఖ్యంగా ఇండియాశాస్త్రవేత్త, సమావేశం ప్రెసిడెంటు అయిన డా॥ హోమీ భాభా ఆయన ప్రశంసించారు.

హైడ్రోజన్ బాంబు సూక్రమీదక తెలువడగల అమోఘ పరమాణుశక్తిని కంట్రోలుచేసేపద్ధతి 20 సంవత్సరాలలో తెలువడగలదనీ, అప్పుడు ఎంత శక్తి అయినా అతి చౌకగా లభించగలదనీ డా॥ భాభా జెనీవాసమావేశములో అన్నారు.

ఎస్. కె. పాటిల్

బొంబాయి, ఆగస్టు 27

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. కె. పాటిల్ నిన్న రంగూన్కు కలకత్తామీదుగా వెళ్ళారు. వీరు బర్మాలోనుండి ఇండోనేషియా సిలోన్ మొదలగు దేశాలకు వెళ్ళగలరు. (యు-పి-ఐ-)

శ్రీ హెచ్. వి. పటాస్కర్

న్యూఢిల్లీ, ఆగస్టు 27

భారతప్రభుత్వ న్యాయమంత్రిత్వశాఖలో మంత్రిగా వున్న శ్రీ హెచ్. వి. పటాస్కర్ ఇరవయేండ్ల న్యాయ వ్యవహారాల మంత్రిగా పిలవబడతారని భారత ప్రభుత్వ మంత్రిమండలి కార్యాలయం ఒక పత్రికా ప్రకటన చేసింది.

6 వ సంయుక్త వారము.

శారద ప్రొడక్షన్స్ వారి

"ఊంచిహవేలి"

తారా నిరూపరాయ్, కరణ్ దివాన్, లలితాపవార్,

రాయల్ కృష్ణా మనోహర్

హైద్రాబాదు. హైద్రాబాదు. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు — 3-30, 6-30, 9 30 గం॥

Screen గిరిష్ చిత్రా రిలీజ్.

1-9-55 తేది (గురువారం) విడుదల

వర్మా ఫిలిమ్స్ వారి లాడ్ల

తారలు: శ్యామ, కరణ్ దివాన్, ఆగా.

దర్శకత్వం. సూర్యకుమార్. సంగీతము; వినోద్.

ప్రభాత్, హయిద్రాబాదు.

ప్యారమౌంటు, సికింద్రాబాదు

కపూర్ చంద్ బ్రదర్సు, బెంగుళూరు రిలీజ్.

పట్టణములో చెప్పుకొనుచున్నారు.

"కన్యాశుల్కమ్" కథలోను చలన చిత్రములోను చాల గొప్పది.

క్రొత్త బాక్సు ఆఫీసు రికార్డులను సృష్టించుచున్నది.

వినోదా వారి

'కన్యాశుల్కమ్'

(తెలుగు)

తా॥ సావిత్రి, యస్.టి.రామారావు, యస్.జానకి, సి యస్.ఆర్, హేమలత, సూర్యకాంతం, గుమ్మడి, వంగర, డా॥ సుబ్బారావు.

రాబోవు మార్పులు

కమల్ హయిద్రాబాదు

ప్యారడైజ్ సికింద్రాబాదు.

మార్కండేయ వరంగల్.

ఆటల సమయములు: 3-0, 6-0 మరియు 9-30 గం॥

[Cima.] చమ్రియా రిలీజ్.

నీవు స్త్రీవైనను, పురుషుడవైనను, ఈ ఘనమైన చిత్రములో గల భావ ప్రేరితములు బిమ్మలను ముంచివేయును.

వేలాది ప్రజలను ఆకర్షించునటువంటి గొప్ప కుటుంబ చిత్రం.

సాధనా వారి

'సంతానం'

(తెలుగు)

తారలు:-

* సావిత్రి * నాగేశ్వరరావు * యస్.వి. రంగారావు * రేలంగి
* శ్రీరంజని * చలం * రమణారెడ్డి * అమర్నాథ్.

దర్శకత్వం: సి. వి. రంగనాథ్ దాస్ పర్యవేక్షణ:- ప్రసాద్.

సంగీతము:- సుశర్ల దక్షిణామూర్తి నేపథ్యము:- లతమంగేష్కర్- జిక్కి- ఘంటసాల.

ఒకే పర్యాయము.

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు. రాజరాజేశ్వరి వరంగల్.

ఆటలు సమయములు:- 3-0, 6-0 మరియు 9-30 గంటలు.

[Cima.] ఆలిండియా ఫిలింకార్పొరేషన్ రిలీజ్.

మీవివాహిత జీవితము సుఖముగా

నున్నదా?

లేకున్న.....

మీరు స్వయముగా ప్రఖ్యాత డాక్టరీ చోహాన్ సలహాలను పొంది సమస్త రోగములనుండి విముక్తి పొందండి. మీరు అన్నిరకముల బలహీనతకు (నపుంసకత్వము, యింద్రియ నష్టము, నిద్రాస్థలనము, అతిమూత్రము, మరియు సమస్త క్లిష్ట స్త్రీవ్యాధులు మొదలగు) వాటిని గ్యారంటీగా చికిత్సచేయుదురు.

రహస్య వ్యాధులకు రహస్య చికిత్స

సమయములు: ఉ॥ 8 గం॥ 1 వరకు, సా॥ 4గం॥ 9 గం॥వరకు.

కుల్దీప్ మెడికల్ హాల్

నాంపల్లిచమన్ సయీద్యభ్యాంగా ఎదుట హైద్రాబాద్.

స్థానికవార్తలు

తేదీ 29-8-1955 సోమవారము నాటి సా॥ 4గం॥ 4 ఘడి శ్రీ కృష్ణదేవరాయల ఆంధ్రభాషా నిలయ భవనమునందు "ఉపాధ్యాయ పండితుల సమస్యలు" జరపబడును. అనాడు ప్రభుత్వ పాఠశాలలయందును ప్రైవేటు పాఠశాలలయందును పనిచేయుచుండు పండితులకు అరుగు అన్యాయములపరిశీలించి వాని నివృత్తికై మార్గములు నిర్ణయింపబడును-

సెప్టెంబర్ మొదటి తేదీన రాజప్రముఖ్ ఆహ్వానంపై సర్ జుల్ఫాన్ అహమ్మద్ ఇర్కత్తీకివస్తున్నారు. వీరు మూడు రోజులపాటు నగరంలో ఉండి సెప్టెంబర్ 3వ తేదీన పాట్నా వెళ్ళుతారు.

(ఎ ఎన్. ఎస్)

శ్రీల ఆరోగ్య విద్యా పరిషత్తు హైదరాబాదు. శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర మహాసభ చరిత్రాత్మకమైన ఓరుగల్లులో సెప్టెంబరు 4,5 తేదీలలో శ్రీ చందా ఆయిల్ మిల్స్ ఆవరణయందు జరపనున్నదని నైజాం- ఈ మహాసభ హయిద్రాబాదు రాష్ట్ర ప్రజాసంఘాధ్యక్షులు శ్రీ దేవి రఘువీరయ్య గారధ్యక్షతన వహించెదరు అఖిల భారత ప్రజా సంఘాధ్యక్షులు శ్రీ కొత్తె వెంకటస్వామి నాయుడు గారు మహాసభను ప్రారంభోత్సవము చేయుదురు- భారతదేశ నలుమూలలనుండి ప్రతినిధులు ఉపన్యాసకులు ఆహ్వానింపబడినారు-

మహాసభలో పాల్గొను ప్రజలకు లందరికి భోజనవసతులు చేయబడినవి- దూర ప్రదేశములనుండి గ్రామముల నుండి రాబడినవారికి ఉండు వసతి సౌకర్యములు కలిగింపబడినవి- తెలిసినంతవరకు ఇతర ప్రాంతాల ప్రజాసంఘములకు ఆహ్వానములు పంపబడినవి-

నిజాం కళాశాల తెలుగు సారస్వత సమితి

హైదరాబాద్, ఆగస్టు 27

నేడు నిజాం కళాశాల తెలుగుసారస్వత సమితి ఎన్నికలు జరిగినవి- శ్రీ చేకూరి కాశయ్య అధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ యం- సి- సత్య ఎన్నికైనారు. వీరి ప్రత్యర్థి కుమారి సుధా శాస్త్రి కార్యదర్శిగా శ్రీ జి- బాలు రావు, రాజేంద్రప్రసాద్‌లు పోటీచేయగా జి- బాబూరావు అత్యధిక మెజారిటీతో ఎన్నికైనారు-

సికింద్రాబాద్ మునిసిపల్

కార్పొరేషన్ ప్రోత్సాహంపై ప్యారడైజ్ టాకీస్ పార్కింగ్ టైటర్ నేషనల్ వాలంటీర్సుకళ శిక్షకులగుణ 26వ తేదీన బహుమతి ఫీలింప ఉచితముగా ప్రదర్శించారు.

(ఎ ఎన్.ఎస్)

అఖిల హైదరాబాద్ 5 వ పెరికజన మహాసభ

హైదరాబాద్, ఆగస్టు 27

హైదరాబాద్ రాష్ట్రీయ పెద్దిక్షత్రియ మహాసభ చరిత్రాత్మకమైన ఓరుగల్లులో సెప్టెంబరు 4,5 తేదీలలో శ్రీ చందా ఆయిల్ మిల్స్ ఆవరణయందు జరపనున్నదని నైజాం- ఈ మహాసభ హయిద్రాబాదు రాష్ట్ర పెద్దిక్షత్రియ జనసంఘాధ్యక్షులు శ్రీ దేవి రఘువీరయ్య గారధ్యక్షతన వహించెదరు అఖిల భారత పెద్దిక్షత్రియ జనసంఘాధ్యక్షులు మద్రాసు మాజీ మంత్రి యశస్వి శ్రీ కొత్తె వెంకటస్వామి నాయుడు గారు మహాసభను ప్రారంభోత్సవము చేయుదురు- భారతదేశ నలుమూలలనుండి ప్రతినిధులు ఉపన్యాసకులు ఆహ్వానింపబడినారు-

మహాసభలో పాల్గొను పెద్దిక్షత్రియులందరికి భోజనవసతులు చేయబడినవి- దూర ప్రదేశములనుండి గ్రామముల నుండి రాబడినవారికి ఉండు వసతి సౌకర్యములు కలిగింపబడినవి- తెలిసినంతవరకు ఇతర ప్రాంతాల పెద్దిక్షత్రియ జనులకు ఆహ్వానములు పంపబడినవి-

లోకజ్ఞానం పోటీలు

హయిద్రాబాదు, ఆగస్టు 27

జనరల్ నాలెడ్జి అఖిలభారతకోర్డు ప్రాంతీయ ఆర్గనైజర్ లోకజ్ఞాన పోటీలు హయిద్రాబాదు రాష్ట్రంలో సెప్టెంబర్ 25 వ తేదీన విజయవాడలో జరుగగలవని తెలియచున్నారు. ఈ పోటీపరీక్షలు జూనియర్, సీనియర్ విద్యార్థులకు జరుగగలవు గెలిచినవిద్యార్థులకు జి కె టి సర్టిఫికెట్లు బహుమతులు ఇవ్వబడగలవు

(ఎ. ఎస్. ఎస్)

తక్కువ ఆదాయంగల వారికొరకై ఇండ్లు

హయిద్రాబాదు, ఆగస్టు 27

సిటీఇంప్రూవ్‌మెంటుబోర్డు హయిదరాబాదు టౌన్ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు సికింద్రాబాద్ తక్కువ ఆదాయంగలవారికొరకై ఇండ్లను కట్టుట ప్రారంభించినది. ఇవి 1953 నూర్చి ఎరకల్లా పూర్తికాగలవు. ఇవి అన్నీ బ్రిటిషువారి కాలపు ప్రజలకుండి దరఖాస్తు కోరగలవగలవు

[ఎ- ఎస్- ఎస్]

రాజాబహద్దర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల

హయిద్రాబాదు, ఆగస్టు 27

సైదుహిళా కళాశాల యొక్క విద్యార్థిసంఘం 1955-56 విద్యాసంవత్సరానికై ఈదినమున కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. అధ్యక్షులు మిస్ తుల్జ కపూర్, కార్యదర్శి మిస్ జి నాథ్ సుభాని, సాంఘిక కార్యదర్శి మిస్ ప్రేమ్‌కపూర్, కోశాధికారి ప్రభావతి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎస్ శాంతా, మిస్ గేమ్స్ కెప్టెన్, మిస్ ఆనందకిశోరి సీనియర్, అర్ట్సుప్రతినిధి మిస్ కమలా కాంత్ సీనియర్ సైన్సు ప్రతినిధి మిస్ శివకామసుందరి జూనియర్స్ అర్ట్సు ప్రతినిధి మిస్. సంతోష కుమారి జూనియర్ సైన్సు ప్రతినిధి మిస్ కె సరస్వతి.

5 వ సంయుక్త వారము.

ఒక కుటుంబ స్త్రీకు ముఖవర్చస్సు ముఖ్యముగాను, దాని ఆమె గుణము ముఖ్యము. దీనిని మీరు ఈ చిత్రమునుండి తెలుసుకొంటారు.

విఠల్ ప్రొడక్షన్స్ వారి

'కన్యాదానం'



చిత్ర మార్కండేయ

సికింద్రాబాదు. వరంగల్

నేడు 3 ఆటలు. 2-30, 6-0, 9-30 గం॥

అధిక ఆకర్షణ;

చూడండి, వినండి:- క్రొత్త ఢిల్లీలో 15 వ ఆగస్టున ప్రధాన మంత్రి గోవాసమస్యపై చెప్పిన స్టేటుమెంటు దృశ్యము.

హ్యాపీ ఫిల్మ్స్ ఎర్ప్రిలీజ్.

ఫిల్మ్ వార్తలు;

'మరిన్ డ్రైవ్'

సిప్పీస్ మాడిన డైరెక్ట్ శ్వరలో ఇర్కుడికి వస్తున్నది. దీని ప్రొడ్యూసర్ డైరెక్టర్ జి. పి సిప్పి మెనర్స్ ప్రకాశ్ పిక్చర్స్ ద్వారా ఉభయనగరాలలోని ప్రముఖ థియేటర్లలో ఇది రిలీజ్ కాగలదు.

బీనారాయ్, ఆజిత్, కె ఎన్. సింగ్, జానీవాల్‌కర్, మోహన, ఉమాదేవి, రాజకపూర్, హరిశివదానిని గెస్టుస్టార్ విజయలక్ష్మి ఇందుకలరు. ఈ చిత్రం కథ సిప్పీ వ్రాసినదే. రొఖ్వ్‌లేటర్ చాయాచిత్రగ్రాహకులుగా పనిచేశారు. పాహిర్ లధియాన్వి ఖయర్ జలాల్‌బాదీ పాటలు ఎస్. దత్తా సంగీతం దర్శకత్వము చేశారు.

ముసీంజీ

హైదరాబాద్‌లోని ఆశోక్ టాకీస్‌లో ఫిల్మిస్థాన్ వారి ముసీంజీ విశేషంగా ప్రేక్షకుల ఆకర్షిస్తున్నది. ఇందలి పాటలు నృత్యాలు సాహసకృత్యాలు చేశారు ఈ చిత్రం సర్వజన ఆదరణకు పాత్రమవడానికి కారణాలు

దీనికి సహాయ ముఖ్య డైరెక్టర్ స్క్రిప్ట్ ప్లే వ్రాసినది నాజిర్ హుసేన్ ముసీంజీలో నటి చినవారు దేవానంద్ నళినిజైవంత్, నిరూపరాయ్, ప్రాణ్ అమిత్ ఎస్.ఎన్. పూరీ, కాశీరాయ్. సంగీతం ఎస్. డి. బర్మన్ ది పాటలు సాహిర్ లుధియ్వి, షైలాంకర్ క్రిష్ణ్యుల పర్యవేక్షణ సచిన్ శంకర్ విజోద్‌లో సాగింది.

షాహరాబ్ మోడి కుందన్

మినర్వా మూవీటోన్ వారి కుందన్ చిత్రానికి ప్రొడ్యూసర్ డైరెక్టర్ షాహరాబ్ మోడి. ఇది జనరల్ సుహాల్‌లో ప్రదర్శింపబడుతుండట్టి అపజయమైనది. దీని డైరెక్టర్ విజయవార్య. ఇందు బాలిక పల్లవిదైన విశ్వాసంలో, సుగతకాలపు చిత్రములు గానిరూపిస్తూ డైరెక్టర్- సంగీతం, వినోదం, అన్నిటికన్నా వహీదా రెహమాన్ నృత్యాలు ప్రేక్షకులకు ఎక్కువగా ఆకర్షిస్తున్నవి.

తారలు.- కాంతారావు, సి.ఎస్. ఆర్., రాజసులు,దొరైస్వామి, జానకి బాలసరస్వతి, బి. రమాదేవి, చంద్రలేఖ, హేమలత. పాండపిక్చర్స్ సికింద్రాబాద్. తమిక్పర్ డిస్ట్రిబ్యూటర్ హక్కులు కలిగిఉన్నది.

హైదరాబాద్ రేడియో

సోమవారం, ఆగస్టు 29

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7 00 తె వా, 7-15 ఎన్ ఎన్. రత్న 7 45 ఎన్ వకాన్. భజన్,గీత్ 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8 30 సి. హెచ్. భీమశంకరరావు ఖయాల్ 9 00 ప్రసారనమస్తి.

మ॥ 12 30 *ఘజల్, యూసఫ్ గీతాలు (భ), 12-50 మ. వా, 1-00 మజ్లీస్- ఇ-అజా 1- 50 తె. వా, 2-00 *ప్రసారనమస్తి.

సా॥ 5 30 *గీతావళి వి. వెంకటేశ్వర్లు 5-45 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై (భ), 6 00 జె. సాంత్రి 6- 30 భక్తిరసము ( ), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ జానపద గీతాలు; బి వెంకటేశ్వర్లు 7-00 తె వా, 7-15 గ్రామసీమ సహకారముద్వారా, కుటీరపరిశ్రమలు, హయిదరాబాదులో పరిసరంటు ఎరువు వినియోగము ప్రత్యేక విశేషాలు 7- 45 క. వా, 8-00 సోషలిస్టువర్ధతి సాంఘిక వ్యవస్థకలు, బాల్యము వినోదము (హిందీ) ఎస్. ఎన్. సుప్తా 8 10 శ్రోతల అభ్యర్థనలకు జవాబులు 8 20 సి హెచ్ భీమశంకరరావు ఖయాల్ 8-35 జలీల్‌లతీఫ్. సితార్ 8 50 ఎమ్ ప్రకాశ్; గీత్ 9-00 ఆం. వా, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 గీతావళి (భ), 9 50 జపిడ్ లతీఫ్ సితార్ 10-15 సి. హెచ్. భీమశంకరరావు, ఖయాల్ 10-30 వసారనమస్తి.

29వ తేదీన ఘనవైభవ రాజ్యలక్ష్మి

కవిరాజ్ పండిత్ దుర్గాప్రసన్నశర్మ వైద్య వాచస్పతి ప్రభావ ప్రభావాత్ "నవరత్నకల్ప" కనిపెట్టి నవారు హైదరాబాదు వచ్చుచున్నారు

విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, మద్రాస్, బెంగళూరు, మైసూరు, కోయంబుత్తూరు, మధుర, తిరుచునాపల్లి, తంజావూరు కరీంనగర్, ఎర్నాకులం, త్రిచూరు, త్రివేండ్రం, నాగర్‌కోయిల్, తిరునల్వేలి, కొట్టాయం మండి వచ్చుచున్నారు.

హైదరాబాదులో

భక్తినిలయ 29 వ తేదీన

తాజ్‌మహల్ హోటల్.

కింగ్‌కోఠీరోడ్, ఫోన్ 659'.

ఉ॥ 7 30 నుండి 12 30 వరకు సా॥ 4-0 నుండి 7-30 వరకు వారిని కలుసుకొని సలహాపొందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణముదేయుదురు.

'నవరత్నకల్ప' వాడండి.

రవలు, రత్నములు, ముత్యము పడుపచ్చ, గోమేధికము, నీలము, నీలకంఠి, వగైరా లొమ్ముది విలువగల రాళ్ళు కలిపినది.

దీర్ఘవ్యాధులు నిర్మూలనమునకు - సుండెజబ్బు హిస్టీరియ. నరములలో పోటు,ఉబ్బసము పటుత్వము. అతిమూత్రవ్యాధి. మతిమరపు, నెత్తురుకెడిపోవుట అజీర్ణవ్యాధి.

ఈ యుందుకు తగినయోగ్యతచేయండి. మస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒకటే యుండు.

అన్ని క్యాంపుల అడ్రసులకు, మరియు ఉచిత లిటరేచరుకు వ్రాయండి

Nava ratna kalpa-pharmacy
Jullundur City (India)

గ్యారెంటీ:- నవరత్న.

నిజాంసాగర్ ప్రాజెక్టు వరదలు

హైదరాబాదు, ఆగస్టు 27

ఎల్లారెడ్డిజిల్లా (కాందూర్)గారి మరియు పరిసరములు రమారమి (200) ఎకరములు నిజాంసాగర్ వరదలవల్ల మునిగిపోయినవి. సుమారు రు. 20000 నష్టము కలిగినది. 5 సంవత్సరముల నుండి ఈ ప్రకారము జరుగుచున్నది. ప్రభుత్వమువారు తగు చర్య తీసుకొనవలెనని తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు ఎస్. లక్ష్మణ్‌గౌడ్ తెలుపుచున్నారు.

ప్రకటన

హిమాయత్ సాగర్ విస్తరణశిక్షణ కేంద్రంలో తెలుపబడే గృహఆర్థిక శాఖలో సహాయపడుతూ రాయ(మహిళా గ్రామస్థాయి కార్యకర్తలు - గ్రామ సేవికల శిక్షణకరపడాలి) పనివికి మహిళాఅభ్యర్థులుండి దరఖాస్తు కోరబడుతున్నది. వేతనం గ్రేడ్ బి.జి. రు. 140 4సార్ల 175 ఇ బి 215 ఈ క్రింది అర్హతలుగల అభ్యర్థిమహిళలు యీనెల్ 31. నిర్ణీతాది (అర్హత సర్టిఫికెట్ల కాపీలతోటాలు 1955 సెప్టెంబరు 3 వ తేదీలోగా హయిద్రాబాద్‌లోని సైఫాబాద్‌లోని భారతప్రభుత్వ రిసెటిల్‌మెంట్ అండ్ ఎంప్లాయిమెంటు రీజియల్ డైరెక్టర్‌కు చేరునట్లు దరఖాస్తు పంపించాలి.

1 పట్టభద్రులై వుండాలి హోం ఎకనమిక్స్,గృహశాస్త్రాలలో అయితే ప్రాధాన్య మివ్వబడును.

2. గ్రామసేవికలకు శిశు సంరక్షణ ప్రజారోగ్యం,రోగులపట్ల శ్రద్ధ,కుటుంబం, గ్రామఆరోగ్యం ముఖ్యమైన అంశాలపై శిక్షణ ఇవ్వవలసిరావడానికాగా సన్నద్ధులగునట్లు హెల్త్‌విజిటర్ అర్హత ప్రథమదశకి సంబంధించిన శిక్షణ పొందుట అవసరం

3 ఎంపికైనవారికి, కట్టె, టేబుల్ రింగ్ ముగ్గుగుడిలో తగినంత అనుభవం పరిశీలించి మలుచడకడ, నేత, చేపుకుట్టుట, బొమ్మలు తయారి, పాస్టెట్ తయారి, కోళ్ళపెంపకం, తేనెటీగల పరిశీలించుచున్నారు [గ్రామీణ పరిశ్రమలు ఘనశ్రేణులలో అనుభవం కలిగియుండాలి

4 అభ్యర్థి 15 సంవత్సరాల కాలమైనా హయిద్రాబాద్‌లో నివసించినవారై వుండాలి. 1955 అక్టోబరు 1 వ తేదీకి 30 సంవత్సరాలకు మించిన వయస్సు వుండరాదు.

హోం ఎకనమిక్సులేక డొమెస్టిక్ సైన్సులో పట్టభద్రులైన మహిళలకు ప్రథమ ప్రాధాన్య మివ్వబడును.

అభ్యర్థులకు 1955 సెప్టెంబరు 7వ తేదీనాడు 10-30 గం॥ కు సికింద్రాబాదులోని సివిల్‌సర్వీస్ హౌస్‌వద్ద డెక్కన్ మెట్ కమిషనర్ కార్యాలయంలో ఇంటర్వ్యూ జరుగును స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావాలి.

అమ్మకమునకు

నూతన విధానమైన హైక్లాస్ ఫ్నిచర్, పెక్‌వర్క్స్ బొంబాయి వారిచే తయారు చేయబడినది. ఆకర్షణీయమైన ధరలకు అమ్మబడును.

వివరములకు

అడ్నాన్ & కంపెనీ

627 హైదర్‌గూడ

హైదరాబాదు.

టెలిఫోన్. 5565.

ADNAN & Co,
Exportess-Importers
627 Hyderguda-
Hyderabad Dn

ఫల, పుష్ప, కాయకూరల ప్రదర్శనము

1955 సం॥ శనివారము 17, మరియు ఆదివారము 18, సెప్టెంబర్ తేదీలలో-

ప్రవేశము ఉచితం

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ముషీరాబాద్‌రోడ్, హైదరాబాద్.

ప్రదర్శించుటకు సంప్రతించండి

గవర్నమెంటు హార్టికల్చరిస్టు హైకోర్టుగూడ, హైదరాబాద్ | లేక ఎగ్జిబిషన్ ఆఫీసు, ముషీరాబాద్‌రోడ్, హైదరాబాద్.

ప్రత్యేక తగ్గింపు ధరలు ఒక నెల వరకు మాత్రమే

1955 మోడలు

మల్లక్ డ్రై బ్యాటరీ రేడియోలు 6 వాల్వులు మధురమైన ధ్వనిచిచ్చు ఆకర్షణీయమైన సెట్టు పాఠశాలలకు, కమ్యూనిటీ ప్రాజెక్టు కేంద్రములకు, వివిధ ప్రజాసంస్థలకు ఎక్కువ లాభదాయకము. హైదరాబాదు రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు.

కాళిదాస్ రేడియోస్

సుల్తాన్ బజారు —— హైదరాబాదు.

A, A

నేటిరాత్రి 4 వ సంయుక్త వారము నేటిరాత్రి

బిమల్‌రాయ్ సమర్పించు

'అపహరణ'

తా॥ భారత్‌భూషణ్, చాంద్ ఉస్మాని, ప్రాణ్,

ఒకే వ్యాయము:

ప్యారెస్ అజంతా

హయిద్రాబాదు సికింద్రాబాదు

సినిమాస్కోపు రిలీజ్.

5 వ మహత్తర వారము.

మీ యిష్టమువచ్చినచోటికి వెళ్ళండి హోటల్, కర్మాగారము కాలేజి, క్లబ్, గార్డెన్ లేక యింకెక్కడకైననుసరే, మీరువిన్నది.

ఫిల్మ్‌స్థాన్ వారి

"ముసీంజీ"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరువరాయ్, ప్రాణ్,

సంగీతము. యస్. డి. బర్మన్.

దర్శకత్వం - సుబోధ్ ముఖర్జి.

అశోక్ పుష్పిబావులి, హైదరాబాద్.

నేడు 3 ఆటలు - 3-30, 6-30, 9-30 గం॥

Trupix

ఇదివరలో వెలువడిన పౌరాణిక చిత్రములలో కల్లా చాల గొప్పది.

కలకత్తాలో 1 వ వారము రు. 1,17000/-

2 వ వారము రు. 76,000/-

దృఢ పూర్తి కథ వెండితెరమీద వచ్చుట మొదటి పర్యాయము:

భాగ్యోదయ పిక్చర్స్ వారి 'సప్తరాత్రి'

తా॥ నిరుపరాయ్, సఫ్రూ, నిరంజన్ శర్మ, రూప్‌లక్ష్మి, లలితాపవార్.

దర్శకత్వ: రామన్ చిదేశాయ్.

సంగీతము: చిత్రగుప్త.

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల.

హేమ తా పిక్చర్స్, 63/2 గాంధీనగర్, బెంగుళూరు.

[Trpuix]